విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

సోమవారం 11, మార్చి 2024 — 8 పేజీలు

ముఖ్యమంత్రి పర్యటనకు ఏర్పాట్లు పూర్తి

విశాలాంధ్ర-పులివెందుల: వైఎస్సార్ జిల్లా పులివెందుల పట్టణంలో సోమవారం విచ్చేస్తున్న సీఎం జగన్ పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లు పూర్తిచేశారు. సోమవారం పలు అభివృద్ధి కార్యక్రమాలను సీఎం చేతుల మీదుగా ప్రారంభించనున్నారు. అధికారుల సమాచారం మేరకు వివరాలిలావున్నాయి. సోమవారం ఉదయం 9.00 గంటలకు తాడేపల్లి నివాసం నుంచి బయలుదేరి పులివెందుల చేరుకుంటారు. ముందుగా డాక్టర్ వైఎస్సార్ గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ ప్రారంభిస్తారు, తర్వాత బనాన ఇంటిగ్రేటెడ్ ప్యాక్ హౌస్ ప్రారంభిస్తారు, అక్కడి నుంచి బయలుదేరి డాక్టర్ వైఎస్సార్ మినీ సెక్రటేరియట్ కాంప్లెక్‌ను ని ప్రారంభిస్తారు, అనంతరం డాక్టర్ వైఎస్సార్ జంక్షన్‌కు చేరుకుని సెంట్రల్ బౌల్ వార్డ్ ప్రారంభించిన తర్వాత వైఎస్ జయమ్మ షాపింగ్ కాంప్లెక్స్‌ను ప్రారంభిస్తారు. అక్కడి నుంచి గాంధీ జంక్షన్‌కు చేరుకుని అనంతరం డాక్టర్ వైఎస్సార్ ఉలిమెల్ల లేక్ ఫ్రంట్ ను ప్రారంభిస్తారు, తర్వాత ఆదిత్యా బిర్లా యూనిట్‌కు చేరుకుని ఫేజ్ 1 ప్రారంభోత్సవంలో

-2లో

సీఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన ఎస్పీ

విశాలాంధ్ర - కడప : ఈ నెల 11న రాష్ట్ర గౌ. ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్ జగన్ మోహన్ రెడ్డి జిల్లాలో పర్యటించనున్న నేపథ్యంలో ఆయా ప్రాంతాల్లో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్ ఐ.పి.ఎస్ పోలీస్ అధికారులను ఆదేశించారు. ఆదివారం పులివెందులలో ముఖ్యమంత్రి పర్యటించే ప్రాంతాలను జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్ పరిశీలించారు. పులివెందుల - కదిరి రోడ్డు లోని ఎస్.సి. ఆర్. సి కళ్యాణ మంటపం లో పోలీస్ అధికారులు, సిబ్బంది కి

-2లో

కవయిత్రుల గడప కడప

మొల్ల సాహిత్య పీఠం వ్యవస్థాపక అధ్యక్షులు విద్వాన్, డాక్టర్ గానుగపెంట హనుమంతరావు

విశాలాంధ్ర - రాజంపేట:కవులకూ, కవయిత్రులకు జన్మభూమి వైయస్సార్ కడప, అన్నమయ్య జిల్లాలని భారత రాష్ట్రపతి అవార్డు గ్రహీత, మహా కవయిత్రి మొల్ల సాహిత్య పీఠం వ్యవస్థాపక అధ్యక్షులు, ప్రముఖ సాహితీవేత్త విద్వాన్ డాక్టర్ గానుగపెంట హనుమంతరావు పేర్కొన్నారు. తాళ్లపాక తిమ్మక్క

-2లో

జోరుగా ప్రజా ఆశీర్వాద యాత్ర

విశాలాంధ్ర -బద్వేలు : మునిసిపాలిటీ పరిధిలో ఆదివారం మార్తోమా నగర్ లో ఇంటింటికి వెళ్లి తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన మ్యాని ఫెస్టో ని ప్రజలకు వివరిస్తూ, బద్వేలు నియోజకవర్గ తెలుగుదేశం జనసేన పార్టీల ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జా రోశన్న సైకిల్ గుర్తుపై ఓటేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరిన యువనేత రితేష్ రెడ్డి. ఇంటింటి ప్రచారంలో భాగంగా యువనేత రితేష్ రెడ్డి మరియు ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జా రోశన్న గార్ల తో ప్రజలు వారి ఇబ్బందులను, సమస్యలను, (డ్రైనేజీ సమస్య, నీటీ సమస్య,) విన్నవించుకోగా టిఅధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే మీ ప్రతీ సమస్యలను పరిష్కరిస్తామని మాట ఇచ్చిన యువనేత రితేష్ రెడ్డి అభ్యర్థి బొజ్జా రోశన్న, ప్రచారంలో యువనేత రితేష్ రెడ్డి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జా రోశన్న మరియు తెలుగుదేశం జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, యువకులు, పాల్గొన్నారు.

ప్రారంభోత్సవానికి ముస్తాబైన శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయం

విశాలాంధ్ర-గాలివీడు: మార్చి 18,19,20 వ తేదీలలో శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయం ప్రారంభోత్సవానికి ముస్తాబైంది. గాలివీడు మండలకేంద్రంలోని పెద్దూరు బ్రాహ్మణవీధిలో వెలసిన అతి పురాతన వేంకటేశ్వర స్వామి ఆలయం పూర్వవైభవం సంతరిం చుకుంటోంది. సాక్షాత్తు శ్రీ అన్నమాచార్యుల వారు స్వయంగా గాలివీడు వేంకటేశ్వర్నుని దర్శించి 'తిమ్మానాయడా' అంటూ కీర్తించిన కీర్తనలతో పులకించిన 13 వ శతాబ్దపు నాటి శ్రీవారి ఆలయం శిథిలావస్థ నుండి నేడు పునఃనిర్మాణ పనులు పూర్తిచేసుకుని విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవానికి ముస్తాబవ్వడం పట్ల గ్రామస్థుల హర్షాతి రేకాలు వ్యక్తమౌతున్నాయి.శ్రీదేవి,భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి విగ్రహాల ప్రాణప్రతిష్ఠ అనంతరం కళ్యాణోత్సవం కార్యక్రమాలను ఆగమనశాస్త్రం ప్రకారం నాగఫణి కిషోర్ శర్మ ఆధ్వర్యంలో టీటీడీ పౌరోహితులచే శాస్త్రోక్తంగా నిర్వహించబడును. చివరి రోజు మార్చి 20 వ తేదీ మధ్యాహ్నం 2 గంటల నుండి కోలాటాలు, చెక్క భజనలు, బృందావనం, కాంతార, వివిధ దేవతామూర్తుల వేషధార ణల్తో నృత్యాలతో బస్టాండు నుండి గేటు నాలుగురోడ్ల కూడలి వరకూ స్వామి వారి శోభాయాత్ర నిర్వహించుటకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ ఈఓ కొండారెడ్డి, ఉత్సవ కమిటీ సభ్యులు స్పష్టం చేశారు. ఈ మహోత్సవానికి విచ్చేయు భక్తులకు మూడు రోజుల పాటు పెద్దఎత్తున అన్నప్రసాధాల వితరణకు సన్నాహాలు చేశామన్నారు.

విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : తల్లితండ్రులు తమ పిల్లల చదువు , క్రమశిక్షణ పై దృష్టి పెట్టాలని అప్పుడే పిల్లల ఉజ్వల భవిష్యత్తు సాధ్యపడుతుందని మాజీ మంత్రి హాజి అహ్మదుల్లా పేర్కొన్నారు. ఆదివారం ఉదయం కడప నగరం , రవీంద్ర నగర్ లోని మద్రస ఫైజె అబ్రార్ 20 వ వార్షికోత్సవ సభను బుఖారియ మసీదు లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన మాజీ మంత్రి హాజి ముహమ్మద్ అహ్మదుల్లా మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా సయ్యద్ హమీద్ మరియు సయ్యద్ బషీర్ సోదరులు మద్రస ఫైజె అబ్రార్ ద్వారా వేల మంది విద్యార్థిని విద్యార్థులకు ఉచితంగా అరబిక్, ఉర్దూ భాషలలో విద్యా బోధన అందిస్తున్నారని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో మౌలానా లియాఖత్ అలి బాఖవి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు సయ్యద్ నజీర్ అహ్మద్, కడప ఇస్లామిక్ సోసైటీ ముఖ్యులు బాబు భాయి, లు ప్రసంగించారు. మద్రస ఫైజె అబ్రార్ డైరెక్టర్లు సయ్యద్ హమీద్, సయ్యద్ బషీర్ లు అతిథుల చేతుల మీదుగా మంచి ప్రతిభ, ర్యాంకులు సాధించిన బాలబాలికలు కు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలోమౌలానా కరీముల్లా ,మద్రస ఫైజె అబ్రార్ ప్రిన్సిపల్ ముఫ్తీ సయ్యద్ ఆసిం , అరబిక్ పండితులు హాఫిజ్ షానవాజ్, హాఫిజ్ జైనుల్ అబిదీన్, హాఫిజ్ ఖాదర్ బాషా, హాఫిజ్ అబ్దుల్ గఫ్ఫార్,హాఫిజ్ ఉబేదుల్లా, నాయకులు విష్ణు ప్రీతం రెడ్డి, అబు తలహా, రహమతుల్లా ఖాన్, ముహమ్మద్ షఫీ పెద్ద సంఖ్య లో విద్యార్థులు వారి తల్లితండ్రులు పాల్గొన్నారు.

మళ్లీ ఇంటింటా ఇందిరమ్మ రాజ్యం: తులసిరెడ్డి

విశాలాంధ్ర-వేంపల్లె: దేశంలోనూ రాష్ట్రంలోనూ మళ్లీ ఇంటింటా ఇందిరమ్మ రాజ్యం రాబోతుందని పీసీసీ మీడియా చైర్మన్ తులసిరెడ్డి జోస్యం చెప్పారు. వేంపల్లెలో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ టీడీపీ, వైసీపీ ప్రభుత్వాల వల్ల విసిగి వేసారిన పేదలందరూ కాంగ్రెస్ వైపు చూస్తున్నార న్నారు. ఈ క్రమంల రాష్ట్ర ప్రజలందరూ కాంగ్రెస్ వైపు దృష్టి కేంద్రీకరిం చారన్నారు. ఆంధ్ర ప్రదేశ్ అప్పులమయమైందన్నారు. జగన్‌రెడ్డి ప్రభుత్వ తీరుపై రైతులు ఆగ్రహిస్తున్నారు, ఉద్యోగ, ఉపాధ్యా యులు మండిపడుతున్నారు, మహిళలు శాపనార్థాలు పెడు తున్నారు. కార్మికులు, కర్షకులు కన్నెర్ర చేస్తున్నారు, విద్యార్థులు అసహనం వ్యక్తంచేస్తున్నారు. నిరుద్యో గులు నిరశతో రగిలి పోతున్నార్రు. యువత మండిప డుతోంది. వ్యవసాయ కూలీలు మార్పు కోరుకుంటు న్నారన్నారు. ఇలా అన్ని వర్గాల ప్రజలు జగన్ పాలనపై విరుచుకుపడు తున్నారన్నారు. 2019 ఎన్నికలకు ముందు టన్నుల కొద్దీ హామీలిచ్చిన అధికారం చేపట్టిన తర్వాత వాటిని విస్మరించా రన్నారు. మద్యపాన నిషేధం అమలు చేస్తామన్నారు, ఏటా జనవరి ఒకటో తేదీన జాబ్ కేలండును విడుదల చేస్తామన్నారు. అక్కచెల్లెమ్మలను ఆదుకుంటా మన్నారు. కానీ ఇందులో ఏ ఒక్కటి అమలు చేయలేదని జగన్ తీరుపై తులసిరెడ్డి ధ్వజమెత్తారు. కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి రాగానే ఇందిరమ్మ అభయం పథకం అమలు చేస్తామన్నారు. ఈ పథకం ప్రకారం ప్రతి పేద నిరుపేద కుటుంబానికి నెలకు రూ.5వేలు చొప్పున ఆర్థికసాయం అందిస్తారన్నారు. జగన్ ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని పథకాలు కలిపినా ఇందిరమ్మ అభయం పథకంకు సరి రావన్నారు. తెలుగు దేశం సూపర్ సిక్స్ ఇందిరమ్మ అభయం పథకం ముందు బలాదూర్ అన్నారు. ఈ పథకం అమలు కావాలంటే కాంగ్రెస్ అధికారం లోకి రావాలన్నారు. కాంగ్రెస్ అధికారం లోకి రావాలి అంటే హస్తం గుర్తుకు వచ్చే ఎన్నికల్లో ఓటేయాలని ఆయన అభ్యర్థించారు.

ఎన్నటికీ తరగనిది మొగమూరు నది

విశాలాంధ్ర-తొండూరు: తొండూరు మండలం ఇనగలూరు గ్రామ సమీపంలో నిర్మించిన మొగమూ రు వాగులో ఎన్నటికీ నీరు తరగలేదు. బహుశా ఐదా రేళ్లుగా ఇక్కడ నీరు పుష్కలంగా ఉంది. వేసవి కాలంలో కూడా నీరు సంపూర్తిగా ఉంది. ఇదంతా దివంగతనేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి చలువేనని ఈ ప్రాంత ప్రజలు చెబుతున్నారు. వివరాల్లోకి వెళితే.. గతంలో ఇనగలూరు సమీపంలో రాకపోకల కోసంచిన్నపాటి వంతెన ఉంది. మెండుగా వర్షాలు వస్తే లేదా వాగుకు ఎగువ భాగాన వరదలు వస్తే వాగు ప్రవాహం వేగంగా ఉంటుంది. ఒక్కోసారి రాకపోకలు కూడా అంతరాయం ఏర్పడింది. ఇదిలావుండగా వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక ఇక్కడ హైలెవల్ వంతెన ఏర్పాటు చేశారు. వర్షపునీరు పూర్తిగా వెళ్లకుండా కొన్నాళ్ల పాటు నీరు నిల్వ ఉండేలా వంతెన ఏర్పాటు చేశారు. గండికోట ప్రాజెక్టు నుంచి ఎత్తిపోతల పథకం ద్వారా మొగమూరు వంతెనకు నీరందించడం అప్పటి వైఎస్ లక్ష్యం. ఈ క్రమంలో గండికోట ప్రాజెక్టు సుమారు 80నుంచి90శాతం పనులు పూర్తయ్యాక వైఎస్ అకాల మరణం చెందిన విషయం తెలిసిందే. ఆ తర్వాత టీడీపీ ప్రభుత్వ హయాంలో గండికోట మిగిలు నిర్మాణాలను పూర్తిచేశారు. అనంతరం 2017లో గండికోట నుంచి మొగమూరు వంతెనకు కృష్ణాజలాలను విడుదల చేశారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు మొగమూరు వాగులో నీరు పష్కలంగా ఉంది. ఈ మధ్యకాలంలో వేసవిలో కూడా వాగు ఎండిన దాఖలాలు మచ్చుకైనా కనిపించవు. మొగమూరు వాగులో నీరు పుష్కలంగా ఉండటం వల్ల ఈ ప్రాంత రైతులు పదికాలాల పాటు వివిధ రకాల పంటలు పండించుకునే అవకాశాన్ని పాలక ప్రభుత్వాలు కల్పించాయనే వాదన ఈ ప్రాంత ప్రజల్లో వినవస్తోంది. మొత్తంమీద మొగమూరు వాగు ఏ ఒక్క సంవత్సరం కూడా ఎండిపోకుండా పాలకులు నీరందిస్తూనే ఉండటం గర్వించతగ్గ విషయంగా చెప్పవచ్చు.

కవయిత్రుల గడప కడప

(మొదటి పేజీ తరువాయి) కవయిత్రి మొల్లమాంబ ఉమ్మడి వైయస్సార్ కడపజిల్లా వారేనన్నారు. కవిత్వంలో మేటి రచనలు చేసి వారు స్త్రీ జాతికి వన్నెతెచ్చారన్నారు. ఆదివారం ఉదయం రాజంపేటలోని ఫ్యూచర్ మైండ్స్ ఉన్నత పాఠశాలలో, మొల్ల సాహితీ జయంతి ఉత్సవా లలో భాగంగా సభ నిర్వహిం చారు. సభాధ్యక్షులు విద్వాన్ డాక్టర్ గానుగపెంట హనుమంత రావు మాట్లాడుతూ, సాహిత్యానికి యువత దూరం అవుతున్నారని ఆవేదన వెలిబుచ్చారు. ప్రభుత్వం కవులను, కళాకారులను, సాహితీ వేత్తలను గుర్తించి, వారిని తగిన విధంగా ప్రోత్సహించాలన్నారు .మొల్ల సాహిత్య సేవా పురస్కారం అందుకున్న స్పెషల్ జ్యూడిషియల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ పసుపులేటి శంకర్ మాట్లాడుతూ, మహా కవయిత్రి పేరుతో పుర స్కారం అందుకోవడం తన సుకృతంగా భావిస్తున్నానన్నారు. విశ్వహిందూ పరిషత్ అధ్యక్షులు కాకర్ల రాముడు మాట్లాడుతూ, మొల్ల రామాయణాన్ని, ఆమె గొంతుకును ప్రజల వద్దకు తీసుకు వెళుతున్న గానుగ పెంట హనుమంతరావు అభినంద నీయు డని ప్రశం సించారు. తెలుగు భాష సంరక్షణ సమితి సహాయ కార్యదర్శి గంగనపల్లి వెంకట రమణ మాట్లాడుతూ, భక్తి సాధనలో తన జీవితాన్ని తరింప చేసుకున్న పుణ్యమూర్తి మొల్ల అని కొనియాడారు. మొల్ల సాహిత్య పీఠం ప్రధాన కార్యదర్శి జీవీ మనోజ్ కుమార్ మాట్లాడుతూ, దైవాంశ సంభూతురాలైన మొల్ల మాంబ, భగవంతు డొక్కడేనని చాటిన శివ కేశవ భక్తురాలన్నా రు. పాఠశాల వ్యవస్థాపకులు నందకిషోర్ మాట్లాడుతూ, మొల్ల కు ,పోతనకు ఎన్నో పోలికలు ఉన్నాయన్నారు. డాక్టర్ కాశీ గారి ప్రసాద్ మాట్లాడుతూ, మొల్లలోని వినయ విధేయతలు, నిరాడంబ రత ,రచన సౌకుమార్యం మహిళలను గౌరవించడం నేటి విద్యార్థులు స్వీకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సాహిత్య అభిమానులు నారాయణరాజు ,కోలేహరి ప్రసాద్, రామచంద్ర నాయుడు, పలుకూరి వెంకట రమణ, రామ మోహన్, డి. నాగార్జున, షేక్ అబ్దుల్లా , యూ.పి.రాయుడు, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.మొల్ల సాహిత్య సేవా పురస్కారం కింద పసుపులేటి శంకర్ ను శాలువా, జ్ఞాపిక, నగదు పారితోషికంతో ఘనంగా సత్కరించారు, ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా అయ్యవారురెడ్డి స్వామి తిరుణాల

విశాలాంధ్ర-సిద్దవటం : మండలంలోని మూలపల్లి గ్రామం పెన్నానది ఒడ్డున వెలసిన అయ్యవారురెడ్డి స్వామి తిరుణాల ఆదివారం ఘనంగా జరిగింది. నిత్యపూజ కొనలో జరిగే మహాశివరాత్రి మహోత్సవాల అనంతరం మరుసటి రోజుననిత్యపూజ స్వామిని దర్శిం చుకున్న భక్తులు మూలపల్లిలోని అయ్యవారు రెడ్డి స్వామిని దర్శించుకుని తిరుణాలను నిర్వహిస్తారు. తిరుణాలకు వచ్చిన భక్తులకు నిర్వాహకులు అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఒంటిమిట్ట సీఐ పురుషోత్తం రాజు సిద్దవటం ఎస్సై పెద్ద ఓబన్న ఆధ్వర్యం లో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

వైసిపిలో చేరిన మాజీ డిప్యూటీ మేయర్ నబి రసూల్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరపాలక సంస్థ మొట్ట మొదటి డిప్యూటీ మేయర్, నర్సింగ్ విద్యా సంస్థల అధినేత ప్రముఖ వ్యాపారవేత్త కె.నబీ రసూల్ , ఆయన కుటుంబ సభ్యులు ఆదివారం వై. ఎస్. ఆర్. కాంగ్రెస్ పార్టీలో చేరారు , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వి.ఎస్. ఆగా జాన్ ముస్లిం మైనారిటీ నాయకులు కూడా స్వచ్ఛందంగా చేరడం జరిగింది. ఈ సందర్భంగా, వారు మాట్లాడుతూ, కుల, మతాలకు వర్గాలకు అతీతంగా జనరంజక పాలన అందిస్తున్న శ్రీ వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి సారథ్యంలో ఏర్పడే ప్రభుత్వం మాత్రమే మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి పరుస్తుందని, ప్రభుత్వ సంక్షేమ పథకాలతోనే ప్రజలు సంతోషంగా ఉండగలుగుతారని వారు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో నాయకులు అహ్మద్ బాషా , నగర అధ్యక్షుడు నారపురెడ్డి సుబ్బారెడ్డి, తోట కృష్ణ, పెద్దిరెడ్డి రామ్మోహన్ రెడ్డి, కార్పొరేటర్ ఆరిఫ్, మహమ్మద్ షఫీ, స్థానిక నాయకులు అల్లా ప్రకాష్, రఫీ, మూసా తదితరులు ఉన్నారు.

.. ఏర్పాట్లు పూర్తి

(మొదటి పేజీ తరువాయి) పాల్గొం టారు, అక్కడి నుంచి బయలుదేరి సంయా గ్లాస్ వద్దకు చేరుకుని, అనంతరం అక్కడి నుంచి బయలుదేరి మధ్యాహ్నం ఇడుపుల పాయ చేరుకుంటారు, అక్కడ వైయస్సార్ మెమోరియల్ పార్కు ప్రారంభో త్సవంలో పాల్గొంటారు, అనంతరం వైఎస్సా ర్ ఎస్టేట్ లోని గెస్ట్‌హౌస్‌కు చేరుకుంటారు, ఆ తర్వాత అక్కడి నుంచి బయలుదేరి సాయంత్రం తాడేపల్లి చేరుకుంటారు.

.. పరిశీలించిన ఎస్పీ

(మొదటి పేజీ తరువాయి)జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్ ఐ.పి. ఎస్ బ్రీఫింగ్ నిర్వహిం చారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్ ఐ.పి.ఎస్ మాట్లాడుతూ.. కడప ఎయిర్ పోర్టు, పులివెందుల హెలి ప్యాడ్, పలు ప్రారంభోత్సవ కార్యక్రమాల వద్ద కట్టు దిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని జిల్లా ఎస్పీ శ్రీ సిద్దార్థ్ కౌశల్ ఐ.పి.ఎస్ పోలీస్ అధికారులను ఆదేశించా రు. కార్యక్రమం లో అదనపు ఎస్పీ (అడ్మిన్) లోసారి సుధా కర్, స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూ రో అదనపు ఎస్పీ వెంకటరాముడు, కర్నూలు అదనపు ఎస్పీ(అడ్మిన్) నాగరాజు, పాల్గొన్నారు.

జనసేనలో చేరికలు

విశాలాంధ్ర-యర్రగుంట్ల : ఎర్రగుంట్ల- పోట్ల దుర్తి గ్రామాలకు చెందిన 20 కుటుం బాలు ఆదివారం జనసేన పార్టీలో చేరాయి. స్థానిక పార్టీ కార్యాల యంలో ఆదివారం వీరికి కోఆర్డినేటర్లు నాగార్జున, దేరంగుల జగదీష్ జనసేన కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజక వర్గంలో పార్టీకి ఆదరణ పెరుగుతోందని పార్టీ అధినేత పవన్‌కల్యాణ్‌ను విశ్వసిస్తున్నారని గుర్తుచేశారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ సముచిత న్యాయం దక్కుతుందన్నారు. జనసేన, టీడీపీ, బీజేపీ పొత్తును స్వాగతిస్తున్నా మని పేర్కొన్నారు. కులమతాలకు అతీతంగా ప్రతి ఒక్కరినీ కలుపుకొని ముందుకు సాగడం ద్వారా పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని ప్రకటించారు. కూటమి ప్రకటించే అభ్యర్థుల విజయా నికి ప్రతి ఒక్కరు శ్రమించాలని వారు పిలుపు నిచ్చారు. పార్టీలో చేరిన వారు ప్రసాద్, వీరవసంతకుమార్, శంకర్, ఓబులేసు, పెద్దిరాజు, చరణ్, గురువర్ధన, సురేంద్ర, సుమన్, కేశవ్, సునీల్, వెంకటసునీల్, రవీంద్ర, చిన్నఓబులేసు, సుమంత్, పవన్ కుమార్, వంశీ, కల్యాణ్, హాజీ అంజిద్, హర్షవర్ధన్ తదితరు కుటుం బాలు ఉన్నాయి. కార్యక్రమంలో జనసైనికులు వీర, శివకుమార్, సురేంద్ర, తరుణ్, పవన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కారు- స్కూటర్ ఢీ.. వృద్ధుడు మృతి

విశాలాంధ్ర-రామాపురం : కర్నూలు చిత్తూరు 40వ జాతీయ రహదారిలోని రామాపురం మండ లం నల్లగుట్టపల్లి పంచాయతీ బీసీ కాలనీ బ్రిక్స్ ఫ్యాక్టరీ సమీపంలో ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో కారు టీవీఎస్ స్కూటర్ ను ఢీకొని స్కూటర్ లిస్టు గునిసెట్టి నారాయణ (68) వృద్ధుడు మృతి చెందాడు. పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. రాయచోటి పట్టణం మాసాపేట గ్రామం రెడ్డివారి పల్లికి చెందిన బేల్దారి గునిశెట్టి నారాయణ తన సమీప బంధువులు రామాపురం మండలం నల్లగుట్టపల్లి గ్రామంలోని కొత్తపల్లి నందు గంగమ్మ జాతరకు బోనాలు పడుతూ ఉంటే బంధువులు పిలవడంతో ఇంటి వద్ద నుంచి ఏపీ04 బీఎల్ 7097 నెంబర్ గల టీవీఎస్ స్కూటర్లో రామపురం వచ్చి తిరిగి నల్లగుట్టపల్లి పల్లె కొత్తపల్లికు వెళ్లడానికి క్రాస్ అవుతుండగా రాయచోటి వైపు నుంచి కడప వైపు వెళ్తున్న ఏపీ28 డియు 0002 నెంబర్ గల కారు స్కూటర్ ను ఢీకొంది. ఈ ప్రమాదంలో నారాయణకు తీవ్ర గాయాలయ్యాయి. సంఘటన స్థ లానికి రామాపురం పోలీసులు చేరుకొని చికిత్స నిమిత్తం 108 వాహనంలో లక్కిరెడ్డిపల్లె ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తూ ఉండగా మార్గమధ్యంలోని మృతి మృతి చెందాడు. మృతిని శివ పరీక్ష నిమిత్తం లక్కీ రెడ్డిపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. శివ పరీక్ష అనంతరం శవాన్ని భార్య బిడ్డలకు అప్పజెప్పి ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వి ఎల్ ప్రసాద్ రెడ్డి తెలిపారు.

వైసీపీ నుండి 100కుటుంబాలు టీడీపీలో చేరిక

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ : మండలంలోని కొత్త రామాయణపు వీధిలో వైఎస్ఆర్సిపి నుండి టిడిపిలోకి 40 కుటుం బాలు చేరాయి. లకిడి రఘు రాములు, సీతా వెంకటసుబ్బయ్య, సీతా బాలాజీ, మరియు తిరుమల శెట్టి సుబ్బారావు ఆధ్వర్యంలో పోరుమామిళ్ల మండల పార్టీ అధ్యక్షుడు నగిరి భైరవ ప్రసాద్ అధ్యక్షతన యువ నాయకులు రితీష్ రెడ్డి, బద్వేల్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థి రోషన్న ఆధ్వర్యంలో వైసీపీ నుండి టిడిపిలోకి 40 కుటుంబాలు చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీతా వెంకటసుబ్బయ్య, తిరుమల శెట్టి సుబ్బారావు, పోరుమామిళ్ల టౌన్ మేజర్ పంచాయతీ సర్పంచ్ యనమల సుధాకర్, రంగసముద్రం పంచాయతీ ఎంపీటీసీ కల్వకూరి రమణ, చిన్నాయుడు, నడిపి వెంకటసుబ్బయ్య, గాలి మురళి, టౌన్ అధ్యక్షుడు మస్తాన్, మాజీ సర్పంచ్ బిజె భాష, ప్రొఫెసర్ భాష, రామ సుబ్బారావు, ఇమామ్ హుస్సేన్, తోట బ్రహ్మయ్య, మొగల్ రహమతుల్లా, సీతా బాలాజీ, కరిముల్లా, తోట జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు. అలాగే రంగసముద్రం పంచాయ తీలోని రాఘవేంద్ర నగర్ ఎస్టీ కాలనీలో వైఎస్ఆర్సిపి నుండి టిడిపిలోకి 60 కుటుంబాలు చేరాయి. బండి ఓబులేసు, టౌన్ అధ్యక్షుడు మస్తాన్, గాలి మురళి, మాజీ సర్పంచ్ ఎస్.ఎం.భాష, తోట బ్రహ్మయ్య, తోట జనార్దన్, తెలుగు గంగా రమణయ్య, సీత బాలాజీ, కరిముల్లా, నాగయ్య, పాల్గొన్నారు.

యధుభూషణ్‌రెడ్డికి ఎన్నికల బాధ్యతలు కేటాయించొద్దు: ఎమ్మెల్సీ

విశాలాంధ్ర-పులివెందుల: రాగల సార్వత్రిక ఎన్నికల్లో డ్వామా పీడీ యధు భూషణ్‌రెడ్డికి ఎలాంటి బాధ్యతలు కేటాయించవద్దని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి కలెక్టరును కోరారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ఏప్రిల్ నెలలో జరిగే ఎన్నికల సందర్భంగా జిల్లాకు చెందిన విశ్రాంతి ఉద్యోగి ప్రస్తుతం అదనపు డ్వామా పీడీ యధు భూషణ్‌రెడ్డిని ఎన్నికలకు ఉపయోగిం చవద్దని కోరా నన్నారు. ఆయన పదవీ విరమణ పొందిన తర్వాత వైసీపీ ప్రభుత్వం యధుభూషణ్‌రెడ్డికి ఎక్స్‌టెన్షన్ ఇచ్చిందన్నారు. ఎన్నికల పరిశీలకులు ప్రోటోకాల్ ఏర్పాటు చేసి బాధ్యతలను అప్పగించా రన్నారు. దీని వల్ల ఎన్నికల విధులు దుర్వినియోగం అయ్యే అవకాశం ఉందన్నారు. ఎన్నికల సమయం లో ఉత్పన్నమ య్యే సస్యలకు ప్రజలు పార్టీలు కేంద్ర ఎన్నికల పరిశీలకుల దృష్టికి తీసుకు వచ్చే క్రమంలో భాష సమస్య వస్తుందన్నారు. అధికారపార్టీకి అనుకూల మైన అధికారి కావడంతో విషయాన్ని తర్చుమా చేసే సమయంలో సరిగ్గా పనిచేయక పోవచ్చు న్నారు. ఎన్నికల సంఘం మ్యాన్‌వల్‌లో కూడా సర్వీస్‌కు ఎక్స్‌టెన్షన్ చేసిని వారిని ఉపయోగిం చకూడదని స్పష్టంగా తెలియ జేయడం జరిగింద న్నారు. సీసీసీ ఇచ్చిన మెమో 128, 2024లో ఇచ్చిన ఉత్తర్వులలో నిబంధన 7లో ఈ విషయాన్ని స్పష్టంగా వెలువడి నట్లు ఆయన చెప్పారు. ఇటీవల కాలంలో జిల్లాలో జరగిన అనేక ఎన్నికల సమీక్షల యధుభూషణ్‌రెడ్డి పాల్గొన్నారని, ఆ మేరకు ఆయన పోటోలు వివిధ దినపత్రికలల్లో ప్రచురించారని తెలి పారు. కావున ఎన్నికల నిబంధ నల నేపధ్యంలో యధుభూషణ్‌రెడ్డిని ఎన్నికలకు బాధ్యతలు కేటాయిం చవద్దని అవసరమైతే జిల్లాలో లేకుండా చూడాలని కలెక్టరుకు విజ్ఞప్తి చేసినట్లు రామగోపాల్‌రెడ్డి వెల్లడించారు.

పుత్తా గెలుపు కమలాపురం అభివృద్ధికి మలుపు: టీడీపీ

విశాలాంధ్ర - చెన్నూరు : నియోజకవర్గంలోని 6 మండ లాలలో పుత్తా గాలి వీస్తోంది, మహిళలు, యువత, రైతులు పుత్తా నరసింహా రెడ్డి వెంట స్వచ్ఛందంగా నడుస్తున్నారని టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి మన్సూర్ అక్బర్ తెలిపారు. ఆదివారం చెన్నూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విలేకరు లతో మాట్లాడుతూ పుత్తా నరసింహా రెడ్డి భొష్యత్తుకు గ్యారెంటీ పేరుతో దాదాపు నియోజకవర్గంలోని ప్రతి ఇంటి దగ్గరకు పోయి కార్యక్రమాలు వివరిస్తుంటే అన్నా నా ఓటు నీకే మా ఇంటి దగ్గరికి మీరు చాలా మార్లు వచ్చారు యిన్ని సార్లు వచ్చిన నాయకుడు మీరే అని ఎదురుగా చెప్పుతున్నారన్నారు. ప్రజలకు తన అవసరం ఉంది అంటే వారి పక్షాన పోరాటం చేస్తూ, అనారోగ్యంతో బాధపడుతున్నా, రోడ్డు మార్గానా ప్రమాదాలు జరిగినా, హాస్పిటల్స్ లో ఉన్నా, ఇంటి దగ్గర ఉన్నా అట్టి వారి ఇంటి కి పోయి పరామర్శించి నిత్యం ప్రజల్లో ఉన్న వ్యక్తి పుత్తా నర్సింహా రెడ్డి అని గుర్తు చేశారు. చంద్రబాబు నాయుడు దగ్గర అత్యంత గౌరవం, అభిమానం కలిగిన వ్యక్తి పుత్తా అని అన్నారు. 2014 నుండి 2019 మధ్య టీడీపీ ప్రభుత్వములో అభివృద్ధి సంక్షేమము నియోజకవర్గం లోని అన్ని గ్రామ ప్రజలకు అందేవిధంగా పనిచేశారని గుర్తు చేశారు. పుత్తా ఎమ్మెల్యే అయితే కమలాపురం నియోజకవర్గం మరింత అభివృద్ధి చేసి ఆదర్శ నియోజకవర్గంగా తీర్చి దిద్దుతాడని విశ్వాసం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో చెన్నూర్ పట్టణ అధ్యక్షులు ఆకుల చలపతి, కుందేటి కృష్ణయ్య యాదవ్, మంజూరు అహమ్మద్,మాబు, సుబ్బా రెడ్డి, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

చతుర్థాహికం మహా ప్రసాదం వినియోగం

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: కాలజ్ఞానకర్త శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి ఆలయంలో మహాశివరాత్రి కళ్యాణ మహోత్సవాలు ఈనెల 7వ తేది నుండి ప్రారంభమై ప్రతిరోజు ఉదయం నుండి వీరబ్రహ్మేంద్రస్వామి వారి సుప్రభాత సేవలు, అభిషేకాలు, కుంకుమార్చనలు, నామసంకీర్తన కార్యక్రమాలతో పాటు భక్తులకు ప్రత్యేక దర్శనాలు వేసవిని ఉద్దేశించి మంచినీరు, మజ్జిగతో పాటు రుచికరమైన భోజనాలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అందులో భాగంగా ఆదివారం ఉదయం సుప్రభాత సేవలు, నామసం కీర్తనం, పారాయణం, బలిహరణ అభిషేకం, వాస్తు హోమ బలిహరణ, గజ ఉత్సవం, మధ్యాహ్నం మహ ప్రసాద వినియోగం, రాత్రికి పుష్ప రథోత్సవం, నేడు పాంచాహికము (పూర్ణా హుతి), కోటొత్స వం, వసం తోత్సవం, పూర్ణా హుతి, శాశ్విత వసంత ఉత్సవం ఉభయదాతలు కార్యక్రమాలను ఆలయ యాజమా న్యం ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహిం చారు. అదేవిధంగా జగన్మాత ఈశ్వరిదేవి ఆలయం లో మహాశివరాత్రి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ప్రతిరోజు సుప్రభాత సేవలు, అభిషే కాలు, కుంకుమార్చనలు, ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఆలయ ప్రాగణంలో చలువ పందిళ్లతో పాటు విద్యుత్ అలంకరణ దీపాలతో ఆలయ కార్యనిర్వాహ ణకుల అధికారి ఆధ్వర్యంలో మఠాధిపతులు శ్రీ వీరశివకుమార్ స్వామి వారి పర్యవేక్షణలో అమ్మవారికి ప్రత్యేక పూజలు, గ్రామోత్సవం, ఈశ్వరిదేవి సింహ వాహనం, గ్రామోత్సవానికి భక్తులకు అన్నదాన కార్యక్రమాలను చేపట్టారు.

రేపు కార్యకర్తల ఆత్మీయ సమావేశం

విశాలాంధ్ర-యర్రగుంట్ల : నియోజకవర్గ కేంద్రమైన జమ్మలమడుగు పట్టణం లో మంగ ళవారం ఉదయం 9 గంటలకు కార్యకర్తలతో ఆత్మీయ సమావేశం నిర్వహిస్తున్న ట్లు టీడీపీ వర్గాలు తెలిపాయి. పార్టీ ఇన్‌చార్జి చదిపిరాళ్ల భూపేష్ రెడ్డి అభ్యర్థిత్వాన్ని బలపరు స్తూ మాజీ ఎమ్మెల్సీ దేవగుడి నారాయణరెడ్డి ఆధ్వర్యం లోజరిగే ఆత్మీయ సమ్మేళనానికి నియోజకవర్గ పరిధిలోని తెలుగుదేశం, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, దేవగుడి కుటుం బీకుల అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. జమ్మలమడుగు మున్సిపల్ కార్యాలయం ఎదురుగా ఏర్పాటు చేసిన సభా వేదిక వద్దకు చేరుకోవాలని కోరారు.

దూదేకులకు మరిన్ని సదుపాయాలు కల్పించాలి : ఎమ్మెల్యే

విశాలాంధ్ర - కడప : ముస్లిం నూర్బాష్- దూదేకులకు మరిన్ని సదుపాయాలు కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని కమలాపురం ఎమ్మెల్యే పి రవీంద్రనాథ్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం నగరంలోని ఎస్ ఎల్ వి కళ్యాణమండపంలో ముస్లిం -నూర్బాష్ దూదేకుల ఆత్మీయ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీకి ముస్లింలతో విడదీయరాని అనుబంధం నెలకొందన్నారు. వైసీపీ ఆవిర్భావం నుంచి నేటి వరకు ముస్లింల ఆదరాభిమానాలతో అనుబంధం మరింత బలోపేతం అవుతుందని కొనియా డారు. .ప్రతిపక్ష నాయకులు చంద్రబాబు బిజెపితో దానోహమై ముస్లిమ్ ల మనోభావాలతో ఆడుకోవడం దారుణం అన్నారు. మైనార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు సుభాన్ భాష మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ముస్లింల మనోభావాలను తాకట్టు పెట్టడానికి ఢిల్లీలో మంతనాలు సాగిస్తున్నాడని విమర్శించారు. టిడిపి నుంచి వైసీపీలో చేరిన జిల్లాని మాట్లాడుతూ ప్రతిపక్ష నాయకులు చంద్రబాబు ముస్లింల మనోభావాలను తాకట్టు పెట్టడాన్ని జీవించుకోలేక వైసీపీలో చేరుతున్న చెప్పారు మైనార్టీల పట్ల అపారమైన ప్రేమను కనబరుస్తున్న రాష్ట్రము ముఖ్యమంత్రి వైఎస్ జగన్ గెలిపించుకోవడానికి సిద్ధమని ప్రకటించారు. కార్యక్రమంలో డిప్యూటీ మీద రెడ్డి వైస్ ఎంపీపీ సుధాకర్ రెడ్డి మాజీ ఎంపీపీ కళా యాదవ్ మోదీ చింతపల్లి మండల వైసీపీ అధ్యక్షులు ఇతర నాయకులు వందలాదిమంది మైనార్టీలు పాల్గొన్నారు..

సీఎం జగన్ ప్రభుత్వంలో సంక్షేమ పథకాల వెల్లువ: డిప్యూటీ సీఎం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం లో అన్ని వర్గాల ప్రజలకు దేశంలో ఎక్కడా లేనివిధంగా అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాల వరాల జల్లుల ను అందిస్తున్నారని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఎస్.బి. అంజాద్ అన్నారు. ఆదివారం 'గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం లో భాగంగా... కడప నగర పాలక సంస్థ 1/1 వ పాత కడప సచివాలయం పరిధిలోని కార్పొరేటర్ ఆర్. చెన్నయ్య, రాజశేఖర్ రెడ్డి(బంగారు రాజా) ఆధ్వర్యంలో పాత కడప సచివాలయం వద్ద నుండి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ప్రారంభించిన ఉప ముఖ్య మంత్రి అంజాద్ బాషా. అనంతరం ఆయన పలు వీధులు, ప్రాంతాల్లోని నివాసాలను సందర్శించారు. ఈ కార్యక్రమంలో ప్రతి కుటుంబానికి లబ్ది చేకూరిందని ప్రభుత్వ పాలనపై సంతృప్తి వ్యక్తం చేయగా.. పలువురు తమ సమస్యలను అంజాద్ బాషా దృష్టికి తీసుకురాగా.. వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా కుల, మత, పార్టీలకతీతంగా అర్హత ఉన్న పేద ప్రజలందరికీ సంక్షేమ పథకాలను అందిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నిండు దీవెనలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక 1 వ డివిజన్ కార్పొరేటర్ ఆర్. చెన్నయ్య, రాజశేఖర్ రెడ్డి(బంగారు రాజా) తో పాటు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బస్టాండును నిర్మించడం అభినందనీయం

విశాలాంధ్ర -సుండుపల్లె : అన్నమయ్య జిల్లా సుండు పల్లి మండల సమీపంలోని విశాలమైన నూతన బస్టాండ్ నిర్మాణం చేపట్టడం అభినందనీయమని రాజ్యసభ ఎంపీ మేడా రఘునాథరెడ్డి జడ్పీ చైర్మన్ ఆకేపాటి అమర్నాథరెడ్డి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాజంపేట నియోజకవర్గ యువ నాయకులు ఎర్రపురెడ్డి అజయ్ రెడ్డి ఏపీ టూరిజం డైరెక్టర్ అజంతా రాణి, రాజంపేట వైసిపి మదన్ రెడ్డి,లు అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలం మరింత విస్తరిస్తుందని అప్పటికే ఇదే మంచి సెంటర్ గా అవుతుందని అన్నారు. ముందు ఆలోచనతో ఆలోచనతో మంచి నిర్ణయం తీసుకొని మండల ప్రజల కోసం బస్టాండ్ నిర్మాణం చేపట్టడం అభినందనీయమని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు, పార్టీ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

టీడీపీ తప్పుడు ప్రచారాలను నమ్మొద్దు

రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డి

విశాలాంధ్ర -సుండుపల్లె : అన్నమయ్య జిల్లా సుండుపల్లె వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమావేశం స్థానిక ఎం సి ఆర్ కళ్యాణ మండపంలో రాజంపేట నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు యర్రపరెడ్డి అజయ్ రెడ్డి, ఏపీ టూరిజం డైరెక్టర్ అజంతా రాణిలు నిర్వహించిన కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం, కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డి రాజంపేట శాసనసభ్యులు మేడా మల్లికార్జున రెడ్డి పార్లమెంట్ సభ్యులు మేడా రఘునాథరెడ్డి, ఉమ్మడి కడప జిల్లా జడ్పీ చైర్మన్ ఆకేపాటి అమర్నాథరెడ్డి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జరగబోవు ఎన్నికల్లో వైఎస్ఆర్సిపి పార్టీని అత్యధిక మెజార్టీతో మరియు రాజంపేట ఎమ్మెల్యే ఆకెపాటి అమర్నాథరెడ్డిని ఎంపీ మిథున్ రెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారు అన్నారు. మండల వైఎస్ ఆర్సిపి నాయకులు ఎర్రపురెడ్డి అజయ్ రెడ్డి ఎర్రపురెడ్డి అజంతమ్మ ఆధ్వర్యంలో ఈ ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం నూతన రాజ్యసభ సభ్యులకు మేడా రఘునాథరెడ్డి మాట్లాడుతూ మండలంలో ఉన్న సమస్యలపై ఆయన మాట్లాడుతూ అందరం సమన్వయం తో ముందుకు వెళ్లాలని మన అంతిమ లక్ష్యంగా రాబోయే ఎలక్షన్ లో జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రి చేసుకోవడమే ధన లక్ష్యంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సైనికుల పని చేయాలని అన్నారు. అందరం పోయే సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు సర్పంచులు , జడ్పీటీసీలు కార్యకర్తలు పాల్గొన్నారు.

బాబు షూరిటి భవిష్యత్ గ్యారెంటీ

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరంలోని 10 వ డివిజన్ లో అప్సర హాల్ సర్కిల్ నుండి కడప నియోజకవర్గ టిడిపి-జనసేన కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి రెడ్డప్పగారి మాధవి రెడ్డి, టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు ఆర్.శ్రీనివాసరెడ్డి బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ పథకాల ప్రచారంలో భాగంగా గడప గడపకు వెళ్లి తెలుగుదేశం పార్టీ ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రబాబు పరిపాలన రాష్ట్రానికి అవసరమని తెలిపారు రాష్ట్రంలో రాక్షస పాలన పోవాలని బాబు పాలన రావాలని పిలుపు నిచ్చారు ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్, అందూరి రాజగోపాల్ రెడ్డి,మాజీ గ్రంథాలయ చైర్మన్ అందూరు రాంప్రసాద్ రెడ్డి, 10 డివిజన్ ఇంఛార్జి నగర అధ్యక్షులు సానపురెడ్డి శివ కొండారెడ్డి పాల్గొన్నారు.

భూకబ్జాదారుల ఆగడాలను అరికట్టాలి : సీపీఐ

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కోట్లాది రూపాయలు విలువ చేసే మూడు ఎకరాల ప్రభుత్వ భూమి చిన్న చౌక్ గ్రామ పొలం సర్వే నెంబర్ 1130 లో సాగర్ కాలనీ వద్ద క్రమేపి అన్యాక్రాంత మవుతుంటే సంబంధిత రెవెన్యూ అధికారులు చోద్యం చూస్తున్నారని సిపిఐ నగర కార్యదర్శి యన్.వెంకట శివ మండి పడ్డారు. ఆదివారం 15వ డివిజన్ పరిధిలోగల సాగర్ కాలనీ వద్ద మూడు ఎకరాల ప్రభుత్వ భూమిని చదును చేస్తూ ఒక్కొక్కటిగా కడుతున్న అక్రమ కట్టడాలను సిపిఐ నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా వెంకట శివ మాట్లాడుతూ అధికారులంతా ఎన్నికల నిర్వహణ హడావుడిలో ఉన్న నేపథ్యంలో కబ్జారాయుళ్లు అధికారం మాటున కడప నగరంలో మిగిలి ఉన్న ప్రభుత్వ స్థలాల కబ్జాకు ఇదే అదునుగా చేసుకొని ప్రభుత్వ స్థలాల అన్యాక్రాంతముకు తెగబడుతున్నారని విమర్శించారు. కడప - రాజంపేట ప్రధాన రహదారికి దగ్గరలో ఉన్న ఈ స్థలం కబ్జాకు ఏళ్ల తరబడి విఫలయత్నం చేస్తున్నారన్నారు. గతంలో కడప మండల రెవెన్యూ అధికా రులు నాటిన ప్రభుత్వ స్థలం బోర్డును సైతం తొలగించి భూకబ్జారాయుళ్ళు బరితెగించారన్నారు. ప్రభుత్వ బోర్డును తొలగించిన వారిని గుర్తించి కడప మండల రెవెన్యూ అధికారులు భూకబ్జారాయుళ్లపై కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. నకిలీ అనుబంధ ఫారములు తయారు చేసుకుంటూ ఒకరి నుండి మరొకరికి అమ్ము కుంటూ ఏదేచగా మూడు ఎకరా లు స్థలాన్ని అన్యాక్రాంతం చేయడానికి అక్రమార్కులు బరితెగించారని విమర్శించారు. ఉర్దూ బాయ్స్ రెసిడెన్షియల్ స్కూల్ ప్రక్కన, బుడ్డాయి పల్లె చెరువు దగ్గరలో ఉన్న కోట్లాది రూపాయల విలువ చేసే ఈ స్థలాన్ని గత 15 ఏళ్లుగా భూకబ్జాదారుల నుండి సిపిఐ గా ఆందోళనలు చేపట్టి కాపాడుకుంటూ వస్తున్నామని , స్థలం చుట్టూ ఫెన్సింగ్ వేసి భూమిని రక్షించాలని సంబంధిత ఉన్నతాధికారులకు ఏళ్ల తరబడి విన్నవించినా ఉపయోగం లేదన్నారు. అక్రమార్కులు పది రోజుల కిందట ఈ స్థలాన్ని బుల్డోజరుతో చదును చేస్తున్నప్పుడే సంబంధిత తహసీల్దార్, ఆర్డీవో లకు సిపిఐ గా విన్నవించామన్నారు. రెవిన్యూ అధికారులు తక్షణమే స్పందించి ఆక్రమిత స్థల అక్రమ కట్టడాలను తొలగించి, స్థలాన్ని స్వాధీనం చేసుకోవాల న్నారు. భూ కబ్జాకు తెగబడకుండా సంబందీకులపై తగు కఠిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం సకాలంలో స్పందించకపోతే సిపిఐ నేతృత్వంలో సొంతిల్లు లేని నిరుపేదలు భూ పోరాటానికి సిద్ధమవుతారన్నారు. ఈకార్యక్రమంలో సిపిఐ నగర కార్యవర్గ సభ్యులు టక్కోలి మనోహర్ రెడ్డి, బ్రహ్మం, శంకర్ నాయక్, మల్లికార్జున, సుబ్బరాయుడు, భాగ్యలక్ష్మి, ఈశ్వరయ్య, మహేష్, పద్మావతి, నరసింహ, కర్ణ, సాయి తదితరులు పాల్గొన్నారు.

సూపర్‌సిక్స్ పథకాలతో ప్రయోజనం

భూపేష్ సతీమణి జ్యోతి

విశాలాంధ్ర-యర్రగుంట్ల : తెలుగుదేశం పార్టీ ముందస్తు ప్రకటించిన మేనిఫెస్టోలోని సూపర్ సిక్స్ పథకాలతో ప్రజలకు ఆర్థిక ప్రయోజనం చేకూరుతుందని జమ్మలమడుగు అసెంబ్లీ నియోజకవర్గ తెదేపా ఇన్‌చార్జి, ఎమ్మెల్యే అభ్యర్థి చదిపిరాళ్ల భూపేష్‌రెడ్డి సతీమణి చదిపిరాళ్ల జ్యోతి స్పష్టం చేశారు. మండలంలోని తిప్పలూరు గ్రామ పంచాయతీ పరిధిలో గల సుంకేసుల గ్రామంలో ఆదివారం తన అత్త సరస్వతమ్మతో కలిసి జ్యోతి బాబు షూరిటీ- భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలోని ప్రతి ఇంటి వద్ద వీరికి మహిళలు సాదర స్వాగతం పలికారు. పార్టీ ప్రచురించిన కరపత్రాలను పంపి ణీ చేయడంతో పాటు సూపర్‌సిక్స్ పథకాల ప్రయోజనాలను ప్రజలకు వివరించారు. జ్యోతి మాట్లాడుతూ జరగనున్న ఎన్నికల్లో తెదేపా అధికారంలోకి రాగానే 18ఏళ్ల పైబడిన మహిళలకు ఆడబిడ్డ నిధి కింద ప్రతి నెలా రూ.1500 వంతున ఏడాదికి రూ.18వేలు, తల్లికి వందనం ద్వారా పాఠశాలకు వెళ్లే విద్యార్థికి ఏడాదికి రూ.15వేల వంతున కుటుంబంలో ఎంత మంది పిల్లలు బడికి వెళితే ఒక్కొక్కరికి రూ.15వేలు చొప్పున తల్లుల బ్యాంకు ఖాతాల్లో జమ అవుతుందని వివరించారు. రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడును, జమ్మలమడుగు నియోజక వర్గానికి భూపేష్‌రెడ్డిని ఎమ్మెల్యేగా చేసుకోవడం ద్వారా ప్రజా సంక్షేమానికి బాటలు వేయాలని ఆమె పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల బాధ్యులు మాలేపాడు మోహన్‌రెడ్డితో పాటు స్థానిక నాయకులు మల్లికార్జునరెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, ఓబులేసు, ఈశ్వరయ్య, శ్రీనివాసులు, లోకేష్, చెన్నారెడ్డి, శ్రీనివాసులు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైసీపీని తరిమికొట్టాలి

ప్రజా ఆశీర్వాద యాత్రలో యువనేత రితీష్

విశాలాంధ్ర-అట్లూరు : అభివృద్ధిని తుంగలో తొక్కారు మట్టి ,ఇసుక మాఫియాదోపిడీని అజెండాగా మార్చు కున్నారు కక్షపూరిత రాజకీయాలకు కేరాఫ్ గా మార్చిన వైసీపీ ప్రభుత్వాన్ని రాష్ట్రం నుంచి తరిమికొట్టాలి ఇందుకు ప్రజలు సహకారం అందించాలి అని బద్వేల్ నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు విజయమ్మ తనయుడు యువనేత రితీష్ కుమార్ రెడ్డి, బద్వేల్ తెలుగుదేశం పార్టీ బాధ్యులు ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జ రోశన్న లు పిలుపునిచ్చారు. ఆదివారం మండల పరిధిలోని కొండూరు గ్రామంలో ప్రజా ఆశీర్వాద యాత్ర, బాబు షూరిటీ-భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని పార్టీ శ్రేణులతో కలిసి రితీష్ నిర్వహించారు. ప్రతి గడప గడప వద్దకు వెళ్లి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టడంతో పాటు భవిష్యత్తు గ్యారెంటీ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బాణసంచా డప్పు వాయిద్యాలు వాయిస్తూ పూల మాలలతో నేతలకు శ్రేణులు ఘన స్వాగతం పలికారు. అనంతరం పలువురు పార్టీ శ్రేణులు పూలమాలలతో రితీష్, బొజ్జ రోశన్న ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుధా, ఎంపీటీసీ లక్ష్మీదేవి, మండల పార్టీ సీనియర్ నాయకులు బోవిల్ల నందగోపాల్ రెడ్డి, మండల పార్టీ ఇంచార్జి శివయ్య స్వామి, మల్లికార్జునరెడ్డి, బోవిల్ల. అమర్ నాథ రెడ్డి, మండల ఎంపీపీ ఇంచార్జ్ పోతిరెడ్డి రెడ్డయ్య, బోవిల్ల అబ్బిరెడ్డి గారి నరసింహారెడ్డి, బద్వేల్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కాకి రిషి కేశవ, బోవిల్ల. జై కృష్ణారెడ్డి, మద్దిక పుల్లారెడ్డి, కుదమల చిన్నపరెడ్డి, గంగిరెడ్డి,కళాశాల ఏవో మన్యం సుధాకర్ రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, కొల్లు .వెంకటసుబ్బారెడ్డి, పొత్తపి.నరసింహ, లక్కిరెడ్డి నారాయణ రెడ్డి, పాటూరు చిలిచి కృష్ణారెడ్డి,బుర్రి రాజా యాదవ్, కాసల టైలర్ అయ్యవార య్య, అట్లూరు సంజీవ్ ,జనసేన, టీడీపీ ,కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

భక్తి శ్రద్ధలతో ఊంజల సేవ

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ : పట్టణంలోని శ్రీ బాలా త్రిపుర సుందరీదేవి సమేత శ్రీ రామలింగేశ్వర స్వామి (శివాలయం) ఆలయంలో శనివారం అత్యంత వైభవంగా ఊంజల సేవా కార్యక్రమంలో ప్రగతి శ్రీనివాస్ ధర్మపత్ని మంజుల పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి సంవత్సరం ఆనవాయితీగా ఈ సంవత్సరం కూడా మహా శివరాత్రి సందర్భంగా రెండవ రోజు ఊంజలసేవా పూజ కార్యక్రమాలలో ప్రగతి శ్రీనివాస్, ధర్మపత్ని మంజుల పూజ నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు మధు శర్మ వేదమంత్రాలతో శ్రీ బాలా త్రిపుర సుందరి దేవి సమేత శ్రీ రామలింగేశ్వర స్వామి ఉత్సవ మూర్తులకు ప్రత్యేక అలంకారంతో పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త కత్తెరగండ్ల సత్యనారాయణరెడ్డి దంపతులు, ద్వారకచర్ల భాస్కర్ రెడ్డి దంపతులు, గొంగల్ రెడ్డి రామిరెడ్డి దంపతులు, మద్దిలేటి దంపతులు భక్తాదులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు ప్రగతి శ్రీనివాస్ దంపతులు అందజేశారు.

వైభవంగా వీర గంగమ్మ తల్లి జాతర ఉత్సవాలు

విశాలాంధ్ర- ఒంటిమిట్ట : ఒంటిమిట్ట మండలం సాలాబాద్ పంచాయతీలోని మలకాట్‌పల్లె సమీపంలోని వెలసిన వీర గంగమ్మ తల్లి జాతర ఉత్సవాలు ఆదివారం నాడు వైభవంగా నిర్వహించారు. రైతు పశు పోషకుల కోసమే ఈ బండలాగుడు పోటీలు నిర్వహిస్తున్నట్లు వైసీపీ ఒంటిమిట్ట మండల రైతు నాయకుడు పాటూరు సుబ్బారెడ్డి అన్నారు. ఆదివారం తెల్లవారు జామున వీరగంగమ్మతల్లిని దర్శించుకొని ఆమెకు ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు వీరగంగమ్మ తల్లికి కుంకు మార్చన, అభిషేకం నిర్వహించారు. ఆమెకు పట్టువస్త్రాలతో బంగారు ఆభరణాలతో అలంకరించారు. సాయంత్రం బండలాగుడు పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు ముఖ్య అతిథులుగా గంగపేరూరు సర్పంచ్ కూండ్ల గంగిరెడ్డి, గొల్ల పల్లె సర్పంచ్ లక్ష్మీనారాయణరెడ్డిలు హాజరయ్యారు. ఈ బండలాగుడు పోటీల్లో గెలుపొందిన వారికి ఉత్సవ కమిటీ వారు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాటూరు సుబ్బారెడ్డి, కూండ్ల ఓబుల్‌రెడ్డి, దున్నూతల లక్ష్మీనారాయణరెడ్డి, మంటపంపల్లె మనోహర్, ఒంటిమిట్ట మండల బీజేపీ మాజీ అధ్యక్షుడు పాటూరు గంగిరెడ్డి, తిప్పన మనోహర్‌రెడ్డి, సాలాబాద్ వీరారెడ్డి, సిగె భాస్కర్‌రెడ్డి, బందారుపల్లె సుబ్బారెడ్డి, బందారుపల్లె వెంకటరెడ్డి, కుడమలూరు వెంకటరెడ్డి, కుడమలూరు శేషారెడ్డి, పెద్ద ఎత్తున మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

అన్ని రంగాల అభివృద్ధి టీడీపీతోనే సాధ్యం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరం అన్ని విధాల అభివృద్ధి చెందాలంటే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలని పోలిట్ బ్యూరో సభ్యులు రెడ్డప్ప గారి శ్రీనివాసులరెడ్డి కడప అసెంబ్లీ అభ్యర్థి మాధవి రెడ్డి అన్నారు. ఆదివారం కడప నగరంలోని 20వ డివిజన్ లో అమురి బాలదాసుతో కలిసి మాట్లాడుతూ కడప నగరంలో పేదరికం మౌలిక సదుపాయాలు కల్పిన బుగ్గవంక పరివాహక ప్రాంతాల్లో నివసించే నిరుపేద మైనారిటీ కుటుంబాలకు ఆశ్రాయం కల్పించుటలో వైసిపి ప్రభుత్వం పూర్తిగ్గ వైఫల్యం చెందిందని మంత్రి అంజాద్ భాష ప్రజాసమస్యల పరిష్కారంలో విఫులమయ్యరని ధ్వజమెత్తారు. 20వ డివిజన్ ఏర్రము కృపల్లిలోని టీడీపి జిల్లా అదికార ప్రతినిధి అమురి బాలదాసుస్వగృహంలో అల్పాహారం విందులో టీడీపి రాష్ట్ర పోలిట్ బ్యూరో సభ్యుడు మరియూ జిల్లా టీడీపీ అధ్యక్షులు శ్రీ ఆర్ శ్రీనివాసులు రెడ్డి హరిప్రసాద్ టీడీపి కడప అసెంబ్లీ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీమతి మాదవి రెడ్డి. పోతుగంటి పీరయ్య బిసిసెల్ నగర అధ్యక్షుడు మల్లికార్జున దూదేకుల .మసపేటశివ దళిత నాయకుడు స్వామినాదం సుధాకరరెడ్డి శివారెడ్డి తిరుమలలేస్, మాసాపెట శంకరన్న .శ్రీ నివాసులు. నాగమునేయ్య నగేంద్రమల. బీసీ నాయకులు. కుమ్మర సాంబ శివయ్యా . మల్లికర్జున .హనీఫ్ మహేష్ చంద్ర నాగరాజు యాదవ్ ప్రసాద్ నాదెళ్ల దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

జగనన్నా ఆరోగ్య సురక్ష వైద్యశిబిరం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: జగనన్నా ఆరోగ్య సురక్ష రెండవ విడతలో భాగంగా శాస్త్రీ నగర్, టిబిరోడ్డు-1, 2 సచివాలయాల పరిధిలోని ప్రజలకు వైఎంఆర్ కాలనీలోని పట్టణ ప్రాధమిక ఆరోగ్య కేంద్రం నందు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ వైద్య శిబిరానికి ముఖ్య అతిథిగా కౌన్సిలర్ వరికూటి ఓబుల్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ శిబిరాలను వార్డు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, అలాగే ప్రభుత్వం ద్వారా వచ్చే పథకాలను అర్హులైన వారు తప్పక పొందాలని ఆయన తెలిపారు. అలాగే జగనన్న అందించే పథకాలను ప్రతి ఇక్కరికి అందేలా చూడాలన్నారు. అనంతరం రెండవ విడత జగనన్నా సురక్ష క్యాంపులో కంటి పరీక్షలు చేయించుకున్న వారికి 67మందికి కంటి అద్దాలు ఆయన చేతులమీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటి ఆర్గనైజర్ ఎంవీ సుబ్బారెడ్డి, గృహసారథుల ఆరవేటి సుబ్బయ్య, రాజేంద్ర, రామచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రతి విద్యార్థీ లక్ష్యంతో ముందుకు సాగాలి

విశాలాంధ్ర-గాలివీడు: ప్రతీ విద్యార్థి లక్ష్యంతో ముందుకు సాగాలని అన్నమయ్య జిల్లా అడిషనల్ జడ్జి కృష్ణన్ కుట్టి పేర్కొన్నారు.ఆదివారం మండలం కేంద్రంలోని రవి చంద్ర ,గౌతమ్ పాఠశాలల వెల్ కమ్ స్వర - 2024 ఫేర్‌వెల్ డే వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పాఠశాల ఆవరణలో నిర్వహించిన స్వర -2024 సమావేశంకు అడిషనల్ జిల్లా జడ్జి కృష్ణన్ కుట్టీ, రాష్ట్ర డి ఓ పి సుదర్శన్ రెడ్డి,వైస్ ఎంపిపి యదు భూషన్ రెడ్డి ముఖ్య అతిథిలుగా హాజరయ్యారు.విద్యార్థినీ, విద్యార్థులు ఆటపాటలతో హొరెత్తిం చారు. ఈ సందర్భంగా జిల్లా అడిషనల్ జడ్జి కృష్ణన్ కుట్టి మాట్లాడుతూ, విద్యార్థులు చదువుకునే దశలోనే అన్నిరంగాలపై అవగాహన పెంచుకోవాలని, చెడు అలవాట్లకు దూరంగా ఉండి తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా రాణించి జీవితంలో పైకి రావాలని ఆకాంక్షించారు. ఈకార్య క్రమంలో డి ఓ పి సుదర్శన్ రెడ్డి , . వైస్ ఎంపిపి యదు భూషణ్ రెడ్డి , జేసీఎస్ కన్వీనర్ ఎస్కే ఖాదర్ మొహిద్దీన్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆవుల నాగభూషణ రెడ్డి,పాఠశాల యాజమాన్యం షింటో ఇమ్మన్యుయల్, సైజు థామస్, ఉపాధ్యాయ బృందం, పాల్గొన్నారు.

ప్రకృతి సౌందర్యానికి ప్రతిరూపం 'లంకమల దారుల్లో'

ఆచార్య టి.రామప్రసాద రెడ్డి

విశాలాంధ్ర-కడప వైవీయూ : లంకమల వివేక్ రచించిన 'లంకమల దారుల్లో' పుస్తకం ప్రకృతి సౌంద ర్యానికి ప్రతిరూపమని సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సంచాలకులు ఆచార్య టి.రామ ప్రసాద రెడ్డి అన్నారు. ఆదివారం ఉదయం యోగి వేమన విశ్వ విద్యాలయం ఆధ్వర్యంలోని సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం బ్రౌన్‌శాస్త్రి సమావేశ మందిరంలో 'లంకమల దారుల్లో' పుస్తక పరిచయ సభను సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం మరియు ఇన్‌టు ద నేచర్ సంయుక్తంగా నిర్వహించాయి. ముఖ్య అతిథిగా విచ్చేసిన సంచాలకులు ఆచార్య టి.రామ ప్రసాద రెడ్డి మాట్లాడుతూ వివేక్ రచించిన 'లంకమల దారుల్లో' పుస్తకం కేవలం యాత్రా సందర్శన పుస్తకమే కాక విజ్ఞానదాయక, కథాంశాలతో కూడుకున్న విశ్లేషణాత్మక రచన అని అన్నారు. ఇన్‌టు ద నేచర్ సభ్యులంతా కలిసి లంకమల అభయారణ్యాన్ని రేయింబవళ్ళు తిరిగి, వారి అనుభవాలను పుస్తకంగా రూపొందించి, లంకమలను అందరికీ చేరువ చేశారన్నారు. రచయిత లంకమల వివేక్ తన స్పందనను తెలియజేస్తూ ఈ కృషి తన వెనుక ఉన్న కుటుంబ సభ్యుల, స్నేహి తుల, ఆత్మీయుల సహకా రంతోనే సాధ్యపడిరదన్నారు. కార్యక్రమాన్ని ఇన్‌టు ద నేచర్ సభ్యులు అరణ్య శేఖర్ సమన్వయం చేశారు. ఈ కార్యక్రమంలో సభాధ్యక్షులు, రాజకీయ విశ్లేషకులు శివ రాచర్ల, సాయంకాలం దినపత్రిక సంపాదకులు చెన్నుపల్లె వెంకటరెడ్డి, కథారచయిత పాలగిరి విశ్వప్రసాద్ రెడ్డి వివేక్ కుటుంబ సభ్యులు, యోగివేమన విశ్వవిద్యాలయం అధ్యాపకులు ఆచార్య రమాదేవి, ఉపాధ్యాయురాలు రాజేశ్వరి, జలధారల టీం సభ్యులు వివేక్ , ఆచార్య కాత్యాయని, సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సహాయ పరిశోధకులు డా. భూతపురి గోపాలకృష్ణ శాస్త్రి, డా. చింతకుంట శివారెడ్డి,శివానందరెడ్డి, సరస్వతి, గోవర్ధన్ రెడ్డి, సుధీర్‌రెడ్డి గ్రంథాలయ సహాయకులు జి.హరిభూషణ రావు, జూనియర్ అసిస్టెంట్ ఆర్.వెంకట రమణ, సిబ్బంది, శ్యాంప్రసాద్ రెడ్డి, రాజారెడ్డి, కొత్తపల్లె రామాంజనేయులు, నరసింహారెడ్డి, రామ్మోహన్ రెడ్డి, రాజగోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

23వ వార్డులో ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం మున్సిపల్ పరిధిలోని 23వ వార్డులో కౌన్సిలర్ వడ్ల ఖలీలుల్లా ఆధ్వర్యంలో ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్ రెడ్డి, సతీమణి రాచమల్లు రమాదేవి, యువ నాయకులు రాచమల్లు రాఘవేంద్రారెడ్డిలు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన వార్డులోని ప్రతి ఇంటికి వెళ్లి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాలనలో ప్రతి కుటుంబానికి మేలు జరిగిందని, ఈ వార్డులో సంక్షేమ పథకాల ద్వారా రూ.30కోట్లు నేరుగా మహిళలకు ఖాతాలలో జమ చేయడం జరిగిందన్నారు. పురపాలక సంఘం నిధుల ద్వారా దాదాపు రూ.2కోట్లతో సిమెంట్ రోడ్డు, కాలువలు తదితర మౌలిక వసతులు ఏర్పాటుచేశామన్నారు. ప్రొద్దుటూరు నియోజకవర్గంలో రూ.1000కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామని, నూతన కూరగాయల మార్కెట్ నిర్మాణం, కొత్తబస్టాండ్ నిర్మాణం, పెన్నా నది హైలెవల్ బ్రిడ్జి, వైఎస్ఆర్ ఇంజినీరింగ్ కళాశాలను అభివృద్ధి చేశామని తెలిపారు. గత టిడిపి పాలనలో అభివృద్ధి శూన్యం అన్నారు. ఏ గడప తొక్కినా జగనన్న సంక్షేమ పథకాల లబ్ధితో చిరునవ్వుతో స్వాగతం పలికారని అన్నారు. తమ వైకాపా ప్రభుత్వంలో మేలు జరిగి ఉంటేనే తనను ఎమ్మెల్యేగా, ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్ రెడ్డిని గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు జమాల్, ఎర్రబల్లి ఇస్మాయిల్, వెంకటరమణ, రామిరెడ్డి పాల్గొన్నారు.

2024లో వైసీపీదే అధికారం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ఖతార్ లోని తాజ్ మహరాజా రెస్టారెంట్ లో ఖతార్ కన్వీనర్ దొండపాటి శశికిరణ్ గారి ఆధ్వర్యంలో నూతన కమిటీ సభ్యుల పరిచయ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా గల్ఫ్ కన్వీనర్ ఇలియాస్ బి.హెచ్. గల్ఫ్ కో కన్వీనర్ గోవిందు నాగరాజు పాల్గొన్నారు. ఇలియాస్ నూతన కమిటీ సభ్యులను పార్టీ కండువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఇలియాస్ మాట్లాడుతూ 40 సం :ల పైగా సుదీర్ఘ రాజకీయ అనుభవం 14 సం :లు ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు తన అమ్ముల పొదిలో ఎన్ని అస్త్రాలు ఉన్నాయో అన్ని ఉపయోగిస్తున్నారు. పవన్ కళ్యాణ్ సామాజిక వర్గం ఓట్ల కొరకు పవన్ కళ్యాణ్ తో పొత్తు పెట్టుకున్న కూడా ఓట్లు షేర్ అయితాయో లేదో అని కాంగ్రెస్ పార్టీతో ఉన్న గత సంబంధాలు ఉపయోగించుకొని మోసురుపల్లి షర్మిల శర్మను కాంగ్రెస్ అధ్యక్షురాలు చేపించి కనీసం 10 శాతం వై.యస్.ఆర్. కాంగ్రెస్ ఓట్లు చీల్చిన పర్వాలేదు అని భావించాడు అది వాస్తవ రూపం దాల్చడం లేదని వై.యస్. వివేకానందరెడ్డి కూతురు, భార్య, వై.యస్. వివేకానంద రెడ్డి ని హత్య చేసిన డ్రైవర్ దస్తగిరి చేత ఎన్నికల సమయం అని మా అధినేత వై.యస్. జగన్మోహన్ రెడ్డి పై అసత్య ఆరోపణలు చేస్తున్నారు. అది కూడా ఆచరణలో రావడం లేదని భయంతో బీజేపీ తో పొత్తు పెట్టుకున్నాడు చంద్రబాబు నాయుడు ఎన్ని కుట్రలు కుతంత్రాలు చేసిన ప్రజల ఆశీర్వాదంతో వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం రెండోసారి వై.యస్. జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావడం తథ్యం అని చెప్పారు. గల్ఫ్ కో కన్వీనర్ గోవిందు నాగరాజు, మాట్లాడుతూ ఖతార్ కన్వీనర్ గా రెండోసారి ఎన్నికైన డి. శశికిరణ్ కి అభినందనలు తెలిపి నూతన కమిటీ సభ్యులు అందరికీ హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖతార్ కన్వీనర్ శశికిరణ్, గల్ఫ్ అడ్వైజర్ వర్జిల్ బాబు, కో కన్వీనర్ జాఫర్ హుస్సేన్, గల్ఫ్ కోర్ కమిటీ సభ్యులు నేతల జయరాజు, నల్లి నాగేశ్వర రావు, దోహా ఖతార్ వై.యస్.ఆర్.సిపి సీనియర్ నాయకులు వర్ధనపు ప్రకాష్ బాబు, కో కన్వీనర్లు మనీష్ రెడ్డి, కె.లక్ష్మయ్య, మోహన్ రెడ్డి,కమిటీ సభ్యులు అందరూ పాల్గొన్నారు.

జాఫర్ హుసేన్ సేవలు ప్రశంసనీయం: డిప్యూటీ సీఎం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరంలోని అగాడి వీధిలో ఉన్న అర్రహ్మాన్ సొసైటీ కార్యాలయంలో ప్రముఖ సీనియర్ సంఘ సేవకులు, రిటైర్డ్ డిప్యూటీ కోఆపరేటివ్ రిజిస్టర్ సయ్యద్ జాఫర్ హుస్సేన్ ఆధ్వర్యంలో పేదలకు నిత్యవసర సరుకులు పంపిణీ కార్యక్రమాన్ని అర్రహ్మాన్ ఇందాద్ వెల్ఫేర్ సొసైటీ ప్రెసిడెంట్ షేక్ మహబూబ్ బాషా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డిప్యూటీ సీఎం ఎస్ బి అంజద్ భాష పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ పవిత్రమైన రంజాన్ మాసం ప్రారంభమవుతున్న శుభ సందర్భంగా దాదాపు 490 మందికి నిత్యవసర సరుకులు మూడు లక్షల 67 వేల 10 రూపాయలతో రంజాన్ నిత్యవసర సరుకుల కిట్లను పంపిణీ చేసిన సంఘ సేవకులు సయ్యద్ జాఫర్ హుస్సేన్ ఇటువంటి మంచి సేవా కార్యక్రమానికి తమ దాతృత్వం చాటుకోవడం ప్రశంసనీయమన్నారు. ప్రతి సంవత్సరం జాఫర్ హుసేన్ అందిస్తున్న సేవలు ఎంతో అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, సొసైటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అభాగ్యులకు కోసం ఆశ్రమం సిద్ధం

విశాలాంధ్ర-కాశినాయన : మండలంలోని ఓబుళాపురం గ్రామ సమీపంలో సగిలేరు నది ఒడ్డున ఉన్న వివేకానంద సేవాశ్రమం అభాగ్యులకు ఆశ్రయం కల్పించేందుకు సిద్ధంగా ఉందని ఆశ్రమ వ్యవస్థాపకులు పాపిజెన్ని రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. దారిద్ర్య రేఖకు దిగువన ఉన్నవారికి, ఆదరణ లేక నిరాశ్రయులైన వారికి ఉచితంగానే అన్ని రకాల వసతులతో సేవలు అందిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ప్రకృతి దగ్గరగా ప్రశాంతమైన వాతావరణంలో దాతల సాయంతో నిర్మించిన వివేకానంద సేవాశ్ర మం నడవ లేని వారికి సైతం సేవ చేస్తున్నా మన్నారు. ఆశ్రమంలో చేరాలనుకునేవారు 8897292237 ఫోన్ నెంబర్ ను సంప్రదించాలన్నారు.

యర్రపురెడ్డి ఆనంద రెడ్డిని కలిసిన ఎంపీలు

విశాలాంధ్ర -సుండుపల్లె : అన్నమయ్య జిల్లా సుండుపల్లె మండల కేంద్రమైన సమీపంలోని రెడ్డివారిపల్లిలో ఏపీ టూరిజం డైరెక్టర్ అజంతారాణి స్వగృహంలో మాజీ మండల కన్వీనర్ యర్రపురెడ్డి ఆనందరెడ్డిని రాజంపేట ఎంపీ మెదన్ రెడ్డి తో పాటు నూతన రాజ్యసభ సభ్యులు మేడ రఘునాథ్ రెడ్డి జడ్పీ చైర్మన్ ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి, రాజంపేట నియోజకవర్గం వైసీపీ నాయకులు మదన్ రెడ్డిలు పరామర్శించారు. మండల రాజకీయంపై కులాంకుశంగా చర్చించారు.

రాజంపేట బీజేపీ ఎంపీ అభ్యర్థిగా కిరణ్ కుమార్ రెడ్డి...?



విశాలాంధ్ర- పీలేరు:ఉమ్మడి రాష్ట్రం లో సీఎం గా పనిచేసిన నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి ని బీజేపీ రాజంపేట ఎంపీ అభ్యర్థి గా .. బరి లోకి దించాలనిఅధిష్ఠానం నిర్ణయించింది.ఈ మేరకు కిరణ్ కుమార్ రెడ్డినుంచి గ్రీన్ సిగ్నల్ రావడంతో మాజీ సీఎం ఎన్నికల బరిలో దిగుతుండటంతో రాజకీయ%శీ% మరింత వేడెక్కనుంది.చంద్రబాబు,పవన్ ల ద్వయంజగన్ ను గద్దే దింపేందుకు పొత్తులో భాగంగా ప్రతి అవకాశాన్ని వ్యూహా త్మకంగా వినియోగించు కుంటున్నారు.ఈ విషయం ఇప్పటికే వాట్సాప్‌లలో, సోషల్ మీడియా చక్కర్లు కొడు తున్నాయి. ఎక్కడ చూసిన చర్చాంశనీయంగా మారింది.ఏది ఏమైనా టీడీపీ, జనసేన, బీజేపీ పొత్తు కుదిరిందే గాని అధి కారంగా ప్రకటన వెలువడలేదు. ఒకవేళ బీజేపీ అధిష్ఠానం రాజంపేట అభ్యర్థిత్వం ఖరారు చేస్తే వైసీపీ, కూటమి (టీడీపీ, జనసేన, బీజేపీ)ల మధ్య రాజకీయం రసవతరంతో పాటు జరగనున్న ఎన్నికలు కీలకం, రాజంపేట వైపు దేశం మొత్తం చూడనున్నది.

వాల్టా చట్టం ఉల్టా..భారీగా కృత్రిమ ఇసుక తయారీ

విశాలాంధ్ర-రామసముద్రం :అన్నమయ్య జిల్లా రామసముద్రం మండలంలో వాల్టా చట్టం ఉల్టాగా మారింది భారీగా కృత్రిమ ఇసుక తయారీ జరుగుతోంది మండలంలోని అనప్పల్లి చెరువు అరికెల పంచాయతీ కోన చెరువు సరిహద్దు గ్రామాలలో మరి కొన్ని చెరువులలో ఇసుక అక్రమ రవాణా దారులు కృత్రిమ ఇసుకను తయారు చేస్తూ రవాణాచేస్తున్నారు. అక్రమ రవా ణాను అరికట్టాల్సిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవ హరిస్తుండడంతో అక్రమార్కులకు మూడు పువ్వులు ఆరు కాయ లుగా ఇసుక అక్రమ రవాణా జరుగుతోంది. కృత్రిమ ఇసుక తో నిర్మించిన ఇల్లు నాణ్యతాపరంగాను లోప భూయిష్టంగా ఉంటా యనేది నగ్నసత్యం. ఇప్పటికైనా అన్నమయ్య జిల్లా ఉన్నతాధి కారి స్పందించి కృత్రిమ ఇసుక తయారీ పై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరముందని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

ఆర్యవైశ్యులు ఐక్యమత్యం చాటాలి - సుబ్బరాజు

విశాలాంధ్ర- మదనపల్లె రూరల్ :ఆర్యవైశ్యులు ఐక్యమత్యం చాటాలని ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ (వార్స్) ఏపీ అధ్యక్షులు జక్కా సుబ్బరాజ్ అన్నారు. ఆదివారం స్థానికబొంతలవారి కళ్యాణమండపంలో శ్రీవాసవీ ట్రస్టు అధ్యక్షులు మాకంఅశోక్ కుమార్ ఆధ్వర్యంలో ఆర్యవైశ్యుల ఆత్మీయ సమ్మేళనం జరి గింది. ఆయన మాట్లాడుతూ ఉమ్మడి చిత్తూరు జిల్లాలో ఆర్య వైశ్యులుఅధికంగా ఉన్నారన్నారు. రాబోయే ఎన్నికల్లో పార్టీలకు అతీతంగాఓటింగ్ లోపాల్గొనాలని కోరారు. తిరుపతిలోని కోట్లు విలువ చేసే కన్యాకా పరమేశ్వరి ఆలయ భూములను సుప్రీంకోర్టుకు వెళ్లి భూములుకాపాడుకున్నామన్నారు. అందరి సహకారంతోనే సాధ్యమైందన్నారు.కాణిపాకం ట్రస్టు సభ్యులు నరసింహులుశెట్టి మాట్లాడుతూఆర్యవైశ్యుల కోసం తాను అండగా ఉంటానన్నారు. తనకు ప్రభుత్వంవైఎస్సార్సీపీతగిన గుర్తింపు ఇచ్చిందన్నారు . తిరుపతికి చెందిన ఆర్యవైశ్య సంఘ నాయకులతో పాటు జిల్లాలోని పలువురు ఆర్యవైశ్య సంఘ నాయకులను ఘనంగా సన్మానించారు.

తలనీలాల సేకరణ హక్కుకు రేపు బహిరంగ వేలం

విశాలాంధ్ర- గుర్రంకొండ :మండలం, చెర్లోపల్లి గ్రామంలో వేంచేసిన రెడ్డెమ్మ దేవత దేవస్థానం నందు భక్తులు అమ్మవారికి సమర్పించు తలనీలాలు సేకరించుకొను హక్కునకు 12. మంగళ వారం ఉదయం 11.00 గంటలకు సీల్డ్ టెండర్ మరియు బహిరంగవేలము దేవదాయ శాఖ అధికారుల పర్యవేక్షణలో జరుగును. ఆసక్తిగలవారు రూ. 5,00000లు ధరావత్తు చెల్లించి పాల్గొనవచ్చునని ఆలయ చైర్మన్ నరసింహారెడ్డి ఈవో మంజుల తెలియజేశారు.

తంబళ్లపల్లి నియోజకవర్గంలో యువతకు ఉపాధి కల్పిస్తాం

టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి దాసరిపల్లి జయచంద్ర రెడ్డి హామీ

విశాలాంధ్ర-బి కొత్తకోట: తంబళ్ళపల్లి నియోజకవర్గం లోని అన్ని వర్గాల యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తామని తంబళ్లపల్లి టిడిపి, జనసేన ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి దాసరపల్లి జయ చంద్రారెడ్డి అన్నారు. ఆదివారం బి కొత్తకోటలో ఇంటింటా తెలుగుదేశం విజయ సంకల్ప యాత్ర లో భాగంగా స్థానిక బీసీ కాలనీ నుండి బెంగళూరు రోడ్ జ్యోతి చౌక్ దిగువబస్టాండు వరకు భారీగా ర్యాలీ నిర్వ హించారు. తొలిత పిటియం రోడ్డు ప్రభుత్వ ఆసుపత్రి దగ్గర జనసేన నాయకుడు చింతల కిరణ్ ఆధ్వర్యంలో భారీ ఘన స్వాగతం పలికారు .అనంతరం బీసీ కాలనీ లోని శ్రీ వెంకటేశ్వర ఆలయంలో పూజలు నిర్వహించి ర్యాలీలో పాల్గొన్నారు. ఆయనకు అడుగడుగునా జన సైనికులు టిడిపి నాయకులు నీరాజనాలు పలికారు .ఈ ర్యాలీకి మండలంలోని టిడిపి నాయకులు కార్యకర్తలే కాకుండా నియోజక వర్గంలోని నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో హాజరయ్యారు. అనంతరం ఎస్ వి జె కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మన నియోజకవర్గంలో వేల కోట్లు సంపద ఉన్నప్పటికీ నియో జకవర్గాన్ని పూర్తిగా అభివృద్ధి చేయలేక దోపిడీకి గురయ్యామన్నారు. రాబోయే ఎన్నికలలో టిడిపి జనసేన ఉమ్మడి ఉమ్మడిఅభ్యర్థి అయిన నాకు అందరూ కలిసికట్టుగా పనిచేసిగెలిపిస్తే నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసి చూపిస్తానని తెలిపారు. నియోజకవర్గంలో పారుతున్న హంద్రీ నీవా నీళ్లతో ప్రతి చెరువు కుంట నింపి వాటి ద్వారా రైతాంగం పండించే పంటలకు ప్రాసెసింగ్ సెం టర్లు ఏర్పాటు చేశా నన్నారు. దీనికి తోడు కియా తరహాలో పలు కంపెనీలను ప్రాజ క్టులను నియోజకవర్గం లో నెలకొల్పి యువతకు ఉద్యోగ అవకాశాలు నిరుద్యోగులకు ఉపాధి అవకాశం కల్పించే బాధ్యత నాదన్నారు .ఇప్పటికే మా అధినాయకుడు నారా చంద్రబాబు నాయుడు కూడా పలు సందర్భాలలో తంబళ్లపల్లె నియోజకవర్గం లో ఎక్కువగా ఉన్న యువతకు పలు కంపెనీలు నెలకొల్పి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని అన్నారు .. రైతులు పండించే పంటలకు గిట్టుబాటు ధర కల్పిస్తూ రైతు ఏ రకం పంట పండిస్తారు వాటికి అనుగుణంగా ప్రాసెస్ కంపెనీలు నెలకొల్పి వాటి ద్వారా రైతులను ఆదుకుంటామని హార్టికల్చర్ ని అభివృద్ధి చేస్తామని ఏ రైతు దిగులు పడాల్సిన అవసరం లేదన్నారు. అలాగే నియోజకవర్గంలో ప్రతి తెలుగుదేశం కార్యకర్తగాని నాయకులు గానీ జనసేన కార్యకర్తలు నాయకులు కానీ ఎవరికి భయపడాల్సిన అవసరం లేదని ధైర్యంగా ముందుకు వచ్చి పోరాడి నియోజకవర్గంలో ఉమ్మడి పార్టీ టిడిపి జనసే జెండా ఎగరవేయాలని కార్యకర్తలకు సూచిస్తూ ధైర్యం నింపారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి కన్వీనర్ నారాయణస్వామి రెడ్డి దాదాము లోకనాథ్ రెడ్డి మోహన్ రెడ్డి తంబళ్లపల్లె నియోజకవర్గం జనసేన సమన్వయకర్త సాయినాథ్క ములకలచెరువు పార్టీ కన్వీనర్ పాలగిరి సిద్ధ కురబకోట పార్టీ కన్వీనర్ వైజి సురేంద్ర, మాజీ జడ్పిటిసి కువైట్ శంకర్, మాజీ సర్పంచ్ మద్దినాయునిపల్లి మస్తాన్ రెడ్డి, టిడిపి నాయకులు మొటుకు శివ మాజీ సర్పంచులు ఆనంద్ రెడ్డి జయ చంద్రారెడ్డి జనసేన నాయకులు చక్కిలాల బాబు. సంఖ్యలో కార్యకర్తలు నాయకులు అభిమానులు పాల్గొన్నారు

కొడవలితో నరికిన స్టేషన్ బెయిలా??

పోలీసులు నిందితులకే సపోర్టు

మాకు న్యాయం చెయ్యరా??

ఆవేదన వ్యక్తం చేస్తున్న బాధితులు

విశాలాంధ్ర-మదనపల్లి : కొడవలితో నరికిన వారికి స్టేషన్ బెయిల్ ఇస్తారా అంటూ బాధితులు విలేకరుల ముందు వాపోయారు. పోలీసులు నిందితులకే సపోర్ట్ చేస్తున్నారు. మాకు న్యాయం చేయడం లేదంటూ పీలేరు నియోజకవర్గం వాయల్పాడు మండలం ఎర్రగుంట్ల బావి గ్రామానికి చెందిన మండ్ల శివ తండ్రి శ్రీనివాసులు తల్లి నాగరత్నాలు ఆవేదన వ్యక్తం చేశారు.. ఆదివారం బాధితులు మదనపల్లి పట్టణంలోని మిషన్ కాంపౌండ్ నందు విలేకరులతో వారు గోడు వెళ్లబోసుకున్నారు.. ఎర్రగుంట్ల బావికి చెందిన పి. హరీష్, పి.పవన్, పి. రవీంద్ర, పి. కిషోర్, పి.సురేంద్ర,జె. నాగేంద్ర, జె.నరసింహులు,పి. బాబు,పి. నారాయణ లు ముకుమ్మడిగా వచ్చి కొడవలితో నరికి తీవ్ర గాయాలు చేశారు. గత 15 ఏళ్లుగా మాపై కక్ష కట్టి ఆర్థిక బలంతో పోలీసుల ద్వారా అక్రమ కేసులు కట్టి వేధిస్తున్నారు.. వాయల్పాడు పోలీస్ స్టేషన్కు పిలిపించి పోలీసులు ద్వారా ఎన్నోసార్లు కొట్టించారు. వ్యవసాయ పొలం వద్ద వైర్లు, స్టార్టర్, మోటార్, చోరీల అక్రమ కేసులతో పలుమార్లు వేధించారు.. పాత కక్షలు మనసులో పెట్టుకొని శుక్రవారం సాయంత్రం మరోసారి మాపై వారందరూ ఏకమై దాడి చేసి గాయపరిచారు.. ప్రాణభయంతో వాయల్పాడు ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి చికిత్సలు తీసుకున్నాం.. అనంతరం శనివారం రాయచోటి లోని ఎస్పీ కార్యాలయానికి వెళ్లి బాధితులపై ఫిర్యాదు చేసాం.. ఆయన అందుబాటులో లేడు.. రాయచోటి డి.ఎస్.పి సైతం అందుబాటులో లేదని తెలిపారు.. వాయల్పాడు సిఐ ఎస్ఐలు నిందితులకే సపోర్టు చేస్తున్నారని మీడియా ముందు తెలిపారు.. హత్యయత్నం కేసు నమోదు చేసి వారిని రిమాండ్కు పంపాలని బాధితులు కోరారు.. వారి నుండి ప్రాణహాని ఉందని రక్షణ కల్పించాల్సిన పోలీసులు నిందితులకే సపోర్టు చేయడంపై కన్నీరు మున్నీరుగా విలపించారు.. మాకు న్యాయం చేసే దిక్కెవారు అంటూ లబోదిబోమన్నారు..

సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు

విశాలాంధ్ర-పీలేరు:బహుజన బిల్డింగ్ వర్కర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే 127 వ వర్ధంతి సందర్భంగా బహుజన బిల్డింగ్ వర్కర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు బలరాం మాట్లాడుతూ సమాజంలో మహిళా విద్య పట్ల వ్యతిరేకత ఉన్న కాలంలో తొలి భారతీయ మహిళా ఉపాధ్యాయురాలిగా ఎదిగిన గొప్ప మహిళ సావి త్రిబాయి పూలే వర్ధంతి అన్నారు.ఈమె కృషి కేవలం స్త్రీ విద్యకే పరి మితంకాలేదు. అనారోగ్యంతో బాధపడుతున్న వ్యాధిగ్రస్తులకు సేవ చేసిన గొప్ప మహిళ.భయంకరమైన ప్లేగు వ్యాధి తో బాధపడుతున్న వారికి సేవ చేస్తూనే మరణించింది.ఈ కార్యక్రమంలో ప్రభాకర్ రాజు సయ్యద్ అలీ బేగ్,రాజేంద్ర,రసూల్, రవి శ్రీనివాసులు రమేషా ముబారక్ అనిల్ సయ్యద్ బాషా రెడ్డి ఖాన్ మోదిన్ భాష కృష్ణ బాబు షావలి షామీర్ పాల్గొన్నారు.

సామాజిక విప్లవకారిణి సావిత్రి బాయి పూలే

విశాలాంధ్ర-పీలేరు: ప్రజాసంఘాల ఆధ్వర్యంలో దొడ్డిపల్లి గ్రామం బంగారంచు ఎస్సీ కాలనీలో సామజిక విప్లవకారిణి సావిత్రిబాయి పూలే 127వ వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి మహి ళలు, ప్రజాసంఘాలు పూలమాలలు వేసి ఘనమైన నివాళులు అర్పించారు ఈ సంద ర్భంగా ప్రజాసంఘాల నాయకులు మాట్లాడుతూ భారతీయ సంఘ సంస్కర్త, ఉపాధ్యాయిని, రచయిత్రి ఆమె నిమ్న వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన జ్యోతీరావ్ పూలే భార్య. కులమత భేదాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమస్వరూపిణి అని అన్నారు.ఆధునిక భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు పీడిత ప్రజలు ముఖ్యంగా స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలితరం మహిళా ఉద్యమకారిణి బాల్యవివాహాలకు మూఢనమ్మకాలకు సతీసహగమనానికి వ్యతి రేకంగా వితంతువు పునర్వివాహాల అసమాన బ్రాహ్మణ వ్యవస్థకు వ్యతిరేకంగా బలమైన ఉద్యమం నడిపిన సామాజిక విప్లవకారిణి అని కొనియాడారు ఈ కార్యక్రమం మాల మహానాడు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల ధరణ్ కుమార్, సీనియర్ నాయకులు కె గట్టప్ప,మాలమహానాడు రాయలసీమ జిల్లా సహాయ కార్యదర్శి నగరిమడుగు సుభాష్, భారతీయ అంబేద్కర్ సేనా అన్నమయ్య జిల్లా నాయకులు ముల్లంగి క్రిష్ణయ్య, జాతీయ అంబే ద్కర్ సేవా సంఘం అన్నమయ్య జిల్లా అధికార ప్రతినిధి మచ్చ రెడ్డెయ్య,మాల మహానాడు మండల ప్రచార కార్యదర్శి దప్పేపల్లి ఆనంద్, కోశాధికారి మద్దెల బాల గంగాధర్,కార్యవర్గ సభ్యులు విజయ్,ఆశ కార్యకర్త తేనేపల్లి రెడ్డమ్మ, వరలక్ష్మి, రూపా, ప్రసన్న, నీలావతి, సుబ్బమ్మ, రాణెమ్మ, నాగరత్న, శ్రీలేఖ, గుర్రప్ప, వెంకట రమణ, సుబ్రహ్మణ్యం, సురేంద్ర, చెంగల్ రాయులు,రెడ్డప్ప, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

రైలు కిందపడి రైతు ఆత్మహత్యయత్నం

విశాలాంధ్ర-మదనపల్లి :భోదకాల వ్యాధితో తీవ్రంగా బాధపడుతున్న ఓ రైతు జీవితంపై విరక్తి చెందాడు. ఆదివారం కురబలకోట రైల్వే స్టేషన్ సమీపంలో రైలు కింద పడి ఆత్మహత్యా యత్నానికి పాల్పడ్డాడు. కురబలకోట మండలంలో ఆదివారం తీవ్ర కలకలం రేపిన ఘటనకు సంబంధించి కదిరి రైల్వే ఎస్ఐ రహీం, హెడ్ కానిస్టేబుల్ బాష కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.. అన్నమయ్య జిల్లా, తంబళ్లపల్లి మండలం, కన్నె మడుగు చాకలపల్లికి చెందిన రైతు రెడ్డప్ప (70) గత కొన్నేళ్లుగా భోదకాల వ్యాధితో తీవ్రంగా బాధ పడుతున్నాడు. దీంతో ఆయన జీవితం పై విరక్తి చెంది చని పోవాలని నిర్ణయించు కున్నాడు. తన చావు గురించి కుటుంబీ కులకు కూడా తెలియ కూడదకుని ఇంటి నుండి బయలుదేరి కురబల కోట రైల్వే స్టేషన్ సమీపాన ఉన్న కొత్తపల్లి వద్దకు చేరుకున్నాడు. ఉదయం 10.30 ప్రాంతంలో తిరుపతి నుండి కదిరి వైపు వెళుతున్న ఓ రైలు కిందపడి ఆత్మహత్యా యత్నానికి పాల్పడ్డాడు. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడి అపస్మారక స్థితికి చేరుకున్న బాధిత రైతునిని రైల్వే సిబ్బంది గుర్తించి కురబల కోట 108కు సమాచారం అందించారు. స్పందించిన మనోహర్, రఫీ క్షతగాత్రుని చికిత్స కోసం వెంటనే మదనపల్లి జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఆస్పత్రి అత్యవసర విభాగం డాక్టర్లు పరీక్షించి వైద్య చికిత్సల అనంతరం అతని పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం తిరుపతికి వెళ్లాలని సూచించారు. ఘటనపై కదిరి రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రహీం హెడ్ కానిస్టేబుల్ భాష తెలిపారు.

భర్త కనపడడం లేదంటూ పోలీసులకు ఫిర్యాదు

విశాలాంధ్ర- రామాపురం: మండలంలోని హసనాపురం పంచాయతీ పప్పి రెడ్డి గారి పల్లి కు చెందిన గరికపాటి వెంకట బాలమురలి (30) ఈనెల 6వ తేదీన నుంచి కనబడడం లేదని తన భార్య సలేంద్ర చిన్న రెడ్డమ్మ ఆదివారం రాత్రి రామాపురం పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు ఎస్సై వి ఎల్ ప్రసాద్ రెడ్డి తెలిపారు. వివరాల్లోకి వెళితే రామపురం మండలం హసనాపురం పంచాయతీ పప్పి రెడ్డి గారి పల్లి చెందిన గరికపాటి వెంకట బాలమురళి తో రాయచోటి పట్టణం. మదనపల్లి రోడ్డు. లోని శివాలయం సమీపంలో నివాసం ఉంటున్న ఆకుల శంకరయ్య కుమార్తె సలింద్ర చిన్న రెడ్డమ్మ తో మూడు సంవత్సరాల క్రితం వివాహమైందని. వారికి ఇద్దరు పిల్లలు బాబు. పాప. ఉన్నారని ఆమె ఫిర్యాదులో తెలిపారు. ఆమె కాన్పు కోసం తండ్రి ఇంటికి రాయచోటికి వచ్చి ఉండిందని తన భర్త గరికపాటి వెంకట బాల మురళి ఆ గ్రామంలో ని ఆలయంలో పూజారి గా పనిచేస్తున్నాడని ఈనెల 6 తేదీన రాయచోటి నుంచి తన స్వగ్రాం పప్పి రెడ్డి గారి పల్లెకు వెళ్తానని చెప్పి అప్పటినుంచి ఇంతవరకు రాయచోటి గాని తన స్వగృహంలో గాని రాలేదని చుట్టుపక్కల బంధువుల ఇండ్లల్లో వెతికినామనీ ఎక్కడ కనిపించక పోవడంతో రామాపురం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు ఎస్సై వి ఎల్ ప్రసాద్ రెడ్డి తెలిపారు.

ఆనందదాయకంగా పూలంగి సేవ

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆరవ రోజు పురస్కరించుకుని ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక వేదపండితులు, ఆలయ అర్చకులు మంత్రోచ్ఛరణలతో వేలాదిమంది భక్తుల సమక్షంలో చండీ హోమాన్ని నిర్వహించారు. అలాగే ఉత్సవాల నిర్వహణలో భాగంగా భద్రకాళీ సమేతుడై వీరభద్ర స్వామి శేష వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. టీటీడీ హిందూ ధర్మప్రచార పరిషత్ వారిచే నిర్వహించిన కోలాటం ఆకట్టుకుంది. అలాగే రాత్రివేళ బ్రహ్మోత్సవాలలో ముఖ్య ఘట్టాలలో ఒకటైన పూలంగి సేవ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. అలాగే చంద్రప్రభ వాహనం మీద ఆసీనులై భద్రకాళీ వీరభద్రులు పురవీధుల లో ఊరేగారు. మంగళ వాయిద్యాలతో సాంస్కృతిక కార్యక్రమాల నడుమ వేదపండితులు, ఆలయ సిబ్బంది అధ్వర్యంలో స్వామి వారిని కన్నులపండువగా ఊరేగింపు కొనసాగింది. ఈ ఉత్సవాలలో చెక్కభజన, కోలాటం లతో పాటు ఉత్సవాలలో ఏర్పాటు చేసిన వివిధ సాంస్కృతిక నృత్య ప్రదర్శనలు అలరింపజేశాయి. ఈ ఉత్సవాలను వీక్షించడానికి తెలుగు, కన్నడ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. బ్రహ్మోత్సవాలలో పాల్గొన్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేయడంతో పాటు అన్నదాన కార్యక్రమం కూడా నిర్వహించారు. బ్రహ్మోత్సవాలలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా భక్తులకు సౌకర్యంగా తగు జాగ్రత్తలు చేపట్టినట్లు ఆలయ చైర్మన్ విజయ, ఈవో రమణా రెడ్డి లు తెలియజేశారు. బ్రహ్మోత్సవాలలో భాగంగా మరో ముఖ్య ఘట్టమైన నంది వహనోత్సవం ఎంతో వైభవంగా జరుగనుంది. అలాగే ప్రమధగణ హోమం, సూర్యప్రభ వాహనం కార్యక్రమాలు జరుగనున్నాయి. గత బ్రహ్మోత్సవాలకు ఏ మాత్రం తగ్గకుండా మరింత వైభవంగా జరుగుతున్నాయి.

ముగిసిన మాలే పెద్దయ్య స్వామి తిరుణాల



విశాలాంధ్ర-రాయచోటిటౌన్: చిన్నమండెం మండలం లోని దేవగుడి పల్లి గ్రామ ఇలవేల్పు దేవుడు అయిన శ్రీ మాలే పెద్దయ్య స్వామి తిరుణాల శుక్రవారం సాగారంతో ప్రారంభమై ఆదివారం తో ముగిసింది ఆదివారం తెల్లవారుజామున చింతాళ్ళ మాలి నుంచి దేవరెద్దును మరియు సెలగోలమ్మను ముస్తాబు చేసుకొని కురువపల్లి మీదుగా దేవగుడిపల్లి నుంచి దేవర ఇంటికి చేరుకొని అక్కడ పూజల అనంతరం బాపూజీ నగర్ కాలనీ మీదుగా జల్లావాండపల్లె ఎద్దు దాసరి ఇంటికి దేవరెద్దు చేరుకోవ్వ డంతో జాతర ముగిసినట్లు నిర్వాహకులు తెలిపారు అయితే ఆదివారం రాత్రి చింతోలమాలినందు గంగదొడ్డి కార్యక్రమం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు

రైతు చైతన్యమే బీసీవై లక్ష్యం

విశాలాంధ్ర-రాజంపేట : రైతు చైతన్యం, యువజన పోరాటమే బీసీవై (భారత చైతన్య యువజన పార్టీ) పార్టీ లక్ష్యమని ఆ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు రామచంద్ర యాదవ్ తెలిపారు. ఆదివారం బీసీవై పార్టీ రాజంపేట ఇంచార్జి ఆకుల నరసయ్య ఆధ్వర్యంలో జాతీయ రహదారిలో గల కళాంజలి ఫంక్షన్ హాల్ కు సమీపంలో బీసీవై పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు రామచంద్ర యాదవ్ పాల్గొని మాట్లాడుతూ విద్యా విధానంలో సమూలమైన మార్పులు తీసుకువచ్చి విలువలు, విజ్ఞానంతో కూడిన విద్యను విద్యార్థులకు అందించి విద్యావిధానాన్ని పూర్తిగా ప్రక్షాళన చేయడమే తమ పార్టీ లక్ష్యం అని తెలియజేశారు. తమ పార్టీ అధికారంలోకి వస్తే ఇంటర్మీడియట్ వరకు పూర్తిగా ఉచిత విద్యతో పాటు యువతులకు డిగ్రీ పీజీ వరకు ఉచిత విద్యను అందిస్తామని తెలిపారు. రైతులలో చైతన్యం తీసుకువచ్చి రైతాంగ విధానాన్ని ప్రక్షాళన చేస్తామని., రాష్ట్రంలోని ప్రతి రైతుకు ఒక ఆవు, పంట రుణాలు మాఫీ, కౌలు రైతుల కోసం ప్రత్యేక చట్టం, రాష్ట్రంలో పెండింగులో ఉన్న నీటి ప్రాజెక్టులకు, ఆయకట్టు రైతులకు ఏడాదికి రూ 10 వేలు, ఆర్ సి వై రైతన్న ప్రోత్సాహక నిధి ద్వారా చారిత్రా త్మక స్థాయి అందించడమే కాకుండా రైతు పండించే ప్రతి పంట విలువలో 10 శాతం ఇన్పుట్ సబ్సిడీ అందజేత, పాల డైరీలను ప్రైవేటు రంగం నుండి సహకార రంగంలోకి తీసుకువచ్చి రైతుల భాగస్వామ్యంతో ప్రతి మండలంలో ఒక డైరీ ఏర్పాటు చేస్తామని తెలిపారు. దేవాదాయ శాఖను పూర్తిగా రద్దుచేసి ప్రతి ఆలయానికి రాజకీయ ప్రమేయం లేని ధర్మకర్తల్ ధర్మకర్తలు, అర్చకులు తో కూడిన కమిటీలు ఏర్పాటు చేసి స్వతంత్ర ప్రతిపత్తి ఏర్పాటు చేసి దేవాలయాల పరిరక్షణ గావిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీసీవై పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ముస్లింల ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: చిన్నమండెం మండల కేంద్రం చావిడికుంట లో ముస్లింలు నిర్వహించిన తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ముస్లింల ఆత్మీయ సమావేశం కు ముఖ్యఅతిథి రాయచోటి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతు ఇక్కడ ఉన్న శాసనసభ్యుడు ఈ ఐదు సంవత్సరాల కాలంలో తన సొంత ఆస్తులు పెంచుకోవడం తప్ప అభివృద్ధి ఏది జరగలేదని, అందుకే రాయచోటి అసెంబ్లీ స్థానాన్ని రాజంపేట పార్లమెంట్ స్థానాన్ని అత్యధిక మెజార్టీతో గెలిపించడానికి ప్రతి ఒక్కరు కష్టపడి పని చేయాలన్నారు. తెలుగు దేశం పార్టీ అధికారం వస్తే యువతకు ఉద్యోగ అవకాశాలు వస్తాయిని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గాజుల ఖాదర భాష, జాఫర్ వలి, అక్రమ్, దస్తగిరి కెడి, రహంతుల్లా, అష్రాఫ్, సలీం, శ్రీనాథ్, షకీర్, అన్వర్,హర్షద్, ఇర్షద్ పాల్గొన్నారు.

బోనాలు సమర్పించిన భక్తులు

విశాలాంధ్ర-రాయచోటి: సంబేపల్లె మండల కేంద్రానికి కూత వేటు దూరంలో వెలసిన దేవరాయ నల్ల గంగమ్మ తల్లికి ఆదివారం కోరిన కోర్కెలు తీరిన భక్తులు బోనాలు సమర్పించి తమ మొక్కుబడులను చెల్లించుకున్నారు. వేకువ జామున నుండే నల్ల గంగమ్మ తల్లి ఆలయం భక్తులతో కిటకిటలాడింది .వేకువ జామున నుండే అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు .అమ్మవారు ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. నల్ల గంగమ్మ తల్లి చల్లగా చూడమ్మా అంటూ భక్తులు అమ్మవారిని వేడుకున్నారు. ఆలయ చైర్మన్ మునగ మురళి స్వామి, ఈవో కొండారెడ్డి భక్తులకు తీర్థప్రసాదాలు అందించి అన్ని ఏర్పాట్లు కల్పించారు.

సాయి పుత్త వర్గీయుల మధ్య ఘర్షణ

పెద్ద చెప్పలిలో పరిస్థితి ఉద్రిక్తం

విశాలాంధ్ర - కమలాపురం : తెలుగుదేశం రాష్ట్ర మాజీ కార్యదర్శి కాశీభట్ల సాయినాథ్ శర్మ గత కొద్ది కాలంగా పార్టీకి దూరంగా ఉంటూ వచ్చారు ఇదిలా ఉండగా మండల పరిధిలోని పెద్ద చెప్పాలి గ్రామంలో సోమవారం ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేసి తర్వాత ఆయన ఆ పార్టీలో చేరేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఆ సమావేశానికి వెళ్ళవద్దని చెప్పేందుకు ఆదివారం తమ అనుచరులను గ్రామానికి పంపడంతో వారు సాయి వర్గీలను వాహనాలలో పుత్తా వద్దకు చేరారు. వారితో పుత్త వారితో సానుకూలంగా మాట్లాడారు సాయి ఇచ్చిన కొంత నగదును వెనుకకు ఇవ్వడంతో పాటు మీరు సమావేశానికి వెళ్లవద్దని చెప్పి పంపారు. ఇది తెలుసుకున్న సాయి తమ వర్గీలతో తమ అనుచరులను పరామర్శించేందుకు ఆ గ్రామానికి వెళ్ళి పరామర్శించారు ఇటీవల పుత్తా సమక్షంలో చేరిన తమ అనుచరులను ఇళ్ల వద్దకు వెళ్లి కేకలు వేశారు తల్లి పాలు తాగి తల్లి. రొమ్ము గుద్ది నోట్లు మీరు నా నుంచి దూరం అవుతున్నారా అని ఆగ్రహంతో మాట్లాడారు. ఇంతలో పుత్తా అనుచరులు సముద్ర పల్లెకు చెందిన భాస్కర్ రెడ్డి పెద్ద చెప్పలికి రావడంతో అది చూసిన సాయి వర్గీయులు ద్విచక్ర వాహనాల్లో బలవంతంగా లాగి కారులో తీసుకెళ్లారు ఇది తెలుసుకున్న పుత్తా తనయులు పుత్ర చైతన్య రెడ్డి ఉత్త లక్ష్మిరెడ్డిలో అక్కడకు చేరుకోవడంతో అప్పటికే సాయి తో పాటు అతని వర్గీయులు రామాపురానికి వెళ్లారని తెలుసుకొని పుత్త వర్గీయులు వెంబడించారు. ఇంతలో పెద్ద చెప్పలి బైపాస్ వద్ద ఎదురు కావడంతో ఇరు వర్గాలు పరస్పరం రాళ్లతో దాడి చేసుకున్నారు దీంతో సాయితోపాటు మరో ఇద్దరికి గాయాలయ్యాయి. ఇప్పటికే అక్కడకు తమ సిబ్బందితో చేరుకున్న ఎస్ఐ ఋషికేశవరెడ్డి ఇరు వర్గాలను చెలాచెదురు చేయడంతో గొడవను సద్దుమణిగింది గొడవలు కానిస్టేబుల్ గంగాధర్ కు గాయాలయ్యాయి. గాయాలైన వారిని చికిత్సల నిమిత్తం కడప రిమ్స్ ఆసుపత్రికి తరలించారు పెద్దచెప్పలిలో ఎలాంటి గొడవలు జరగకుండా సీఐ రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు. ఇరు వర్గాలపై కేసు నమోదు చేసినట్లు స్థానిక ఎస్సై తెలిపారు.

టీడీపీ అధిష్టానం రైల్వేకోడూరుపై దృష్టి సారించాలి

లేకపోతే రాజీనామాలకు వెనుకాడం



విశాలాంధ్ర - రైల్వేకోడూరు : తెలుగుదేశం పార్టీ స్టేట్ అధిష్టాన వర్గం రైల్వేకోడూరు నియోజకవర్గ రాజకీయాలపై వెంటనే స్పందించి పునరాలోచించి నిర్ణయం తీసుకోకపోతే రాజీనామాలకు వెనుకాడం అని టిడిపి సీనియర్ నాయకులు కెకె చౌదరి, గంగరాజు వెంకటేశ్వరరాజు,నాయుడోరి రమ ణ,కెజెపి రెడ్డెయ్యనాయుడు, మాచినేని విశ్వేశ్వర నాయుడు, పులెల రమేష్ బాబు,కొమ్మా శివ,పెరుగు కిష్టయ్య నాయుడు, తదితరులు కస్తూరి విశ్వనాథ నాయుడు ఎదుటే కార్యకర్తలు నాయకులు భావోద్వేగా లను అదుపు చేసుకోలేక కన్నీటితో ఆగ్రహ ఆవేశాన్ని వ్యక్తం చేశారు.ఆదివారం టిడిపి ప్రధాన కార్యాలయం లో పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడా రు. టిడిపి కనుమరుగౌతున్న సమయంలో విశ్వనాథనాయుడు పగ్గాలు చేపట్టి కార్యకర్తలకు నాయకులకు అండగా నిలబడి పార్టీకి పూర్వ వైభవం తీసుకురావడానికి అహర్నిశలు కృషి చేసిన నాయుడికి అన్యాయం జరిగితే సహించం అని దేనికైనా సిద్ధమేనని సవాల్ విసిరారు.ఇక్కడ జరుగుతున్న రాజకీయాలు అధిష్టానానికి బాగా తెలుసన్నారు.కార్యకర్తలు, నాయకులు సంయమనం పాటించాలని తొందం౯పాటు నిర్ణయాలు తీసుకోవద్దని కోరారు.అదిష్టాన వర్గంలో మార్పు వస్తుందో, రాదో వేసిచూసి తరువాత టిడిపి కుటుంబ సభ్యులు అందరం కలసి ఆఖరి నిర్ణయం తీసుకుందామని సమావేశంలో తీర్మానించారు.పార్టీలో జరుగుతున్న పరిణామాలు అందరికి తెలియని కాపు,పార్టీ కోసం త్యాగం చేశామన్నారు. పార్టీ కోసం ఆస్తులు పోగొట్టుకున్నాం, మనుషులను పోగొట్టుకున్నామన్నా రు.5 మండలాల నుంచి మండల అధ్యక్షులు, క్లస్టర్ ఇంఛార్జీ లు,యూనిట్ ఇంఛార్జీ లు, బూత్ ఏజెంట్లు అందరూ ఇక్కడి వచ్చి వ్యక్త పరిచిన కన్నీటి బాధలు, భావోద్వేగాలే ప్రత్యక్ష నిదర్శనం అన్నారు.పార్టీలోని కొంత మధ్య వర్తులు చంద్రబాబు ను తప్పుదోవ పట్టించారా,లేక చంద్రబాబు తొందరపాటు నిర్ణయం తీసుకున్నారా వేసిచూద్దా మన్నారు.అదిష్టానవర్గం ఆలశ్యం చేస్తే పార్టీ తీవ్రంగా నష్టపోతుం దన్నారు.కొత్తగా పార్టీలోకి వచ్చిన వారు కోట్లు ఖర్చు పెట్టడం కాదు, నియోజకవర్గంలోని 252 పోలింగ్ బూత్ లపై పూర్తి అవగాహన ఉండాలి,ఏపీ పోలింగ్ బూత్ లలో ఎటువంటి ఏజెంట్లను నియమించాలో అనుభవం ఉన్న వారే రాణించ గలరన్నారు.కొత్త వచ్చిన వారు పోలింగ్ బూత్ లపై అవగాహన వచ్చే లోపు ఎలక్షన్ అయిపోతుందన్నా రు.ఇవన్ని అధిష్టాన వర్గం ఆలోచించి నిర్ణయం తీసుకోవాలన్నారు.నిర్లక్ష్యం చేస్తే పార్టీ తీవ్రంగా నష్టపోతుందన్నారు.ఈ సమావేశంలో కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

ఎన్నికల కోసమే గ్యాస్ ధర తగ్గింపు: కాంగ్రెస్

విశాలాంధ్ర-పులివెందుల: సార్వత్రిక ఎన్నికల కోసమే బిజెపి ప్రభుత్వం వంట గ్యాస్ సిలిండర్ ధర 100 రూపాయలకు తగ్గించిందని కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రమేష్, పులివెందుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కేతిరెడ్డి తిరుపాల్రెడ్డి. సింహాద్రిపురం మండల అధ్యక్ష ఉపాధ్యక్షులు శివ, బ్రహ్మం లు పేర్కొన్నారు. పులివెందులలో ఆదివారం వారు విలేకరులతో మాట్లాడుతూ రానున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఓట్లు దండుకునేందుకు బిజెపి ప్రభుత్వం నాటకాలు ఆడుతుంది అన్నారు. ప్రస్తుతం ఒక్కో సిలిండర్ పై వంద రూపాయలను తాత్కాలికంగా మాత్రమే తగ్గించారన్నారు. ఎన్నికలు పూర్తవుగానే తిరిగి గ్యాస్ ధర పెంచుతారన్నారు కేంద్రంలో బిజెపి అధికారం చేపట్టే నాటికి గ్యాస్ సిలిండర్ ధర రూ.400లు ఉండేద న్నారు. బిజెపి పదేళ్ల కాలంలో సిలిండర్ ధర రూ.1200 వరకు పెంచారన్నారు. అదే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రూ. 500లకే సిలిండర్ ను సరఫరా చేస్తారన్నారు. ఈ విషయం కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో కూడా రూపొందించారన్నారు. కాంగ్రెస్ పార్టీ మాటిస్తే ఏనాడూ తప్ప లేదన్నారు. ప్రజలు కూడా ఆలోచించి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని వారు కోరారు.

నేటి నుండీ ప్రారంభం కానున్న గంగమ్మ జాతర

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లె : నేటి నుండీ ప్రారంభం కానున్న గంగమ్మ జాతరకు లక్షల్లో తరలి రానున్న భక్తులకు చలువ పందిళ్లు ఏర్పాటు చేయడంతో పాటు అమ్మవారి దర్శనం కోసం భక్తుల కు ఇబ్బందులు కలగకుండా భారీ కేడ్లు ఏర్పాటు చేసి క్యూలైన్లు ఏర్పాటు చేశారు. జాతరకు వచ్చే మహిళలకు శాశ్వత స్నానపు గదులను, మరుగు దొడ్లను వినియోగంలోకి తీసుకొచ్చారు. ఆలయం మొత్తం విద్యుత్ దీపాలతో అలంకరించడంతో కొత్త శోభ నెలకొంది. జాతరకు ఇప్పటికే మిఠాయి బండ్లు, చెరకుల బండ్లు, హొటళ్లు, శీతల పాని యాల అంగళ్లు, రంకుల రాట్నాలు,సర్కస్ కోసం ఏర్పాట్లు పూర్తవడంతో జాతర శోభ ప్రారంభ మైంది.ఇప్పటికే భక్తులు జాతరకు చేరుకోవడంతో అమ్మవారి దర్శనం కొరకు క్యూలైన్లల్లో భక్తులు వేచి ఉన్నారు. దాతల సహకారంతో అమ్మవారిని వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేక అలంకరణలు చేయడానికి ప్రక్క రాష్ట్రం నుండీ పూలను తెప్పించి అలంకరణ చేయడానికి ముమ్మర ఏర్పాట్లు చేస్తున్నారు..ఆలయ ఛైర్మన్ మురికినాటి రెడ్డెయ్య,ప్రత్యేక అధికారి రవీంద్ర రాజు, మండల ఉపాధ్యక్షులు సమరసింహ్మా రెడ్డి,సర్పంచ్ వెంకటనారాయణ రెడ్డి లు ఆలయంకు వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుం డా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తూ ఉన్నారు. రాయచోటి డిస్పీ మహబూబ్ బాషా,సిఐ జీవన్ గంగనాధ బాబు, ఎస్.ఐ విష్ణువర్షన్ బాబు తమ సిబ్బందితో కలిసి ట్రాఫిక్ సమస్య లేకుండా, రోడ్డు పరిధిలోని వాహ నాలకు లోనికి అనుమతి లేకుండా బౌండరీ లైన్లను ఏర్పాటు చేశారు. భక్తులకు తాగునీటి సమస్యను తీర్చడానికి లక్కిరెడ్డిపల్లెకు చెందిన విలేకర్లు ఉచితంగా నీళ్ల ప్యాకెట్లు,వాటర్ బాటిళ్లును,మజ్జిగ ప్యాకెట్లను అందించడానికి సిద్దం చేశారు. అయ్యప్ప సేవాసమితి, గంగమ్మ తల్లి సేవాసమితి, మానవతా స్వచ్ఛంద సంస్థ వారి ఆధ్వర్యంలోను భక్తులకు ఉచితంగా మజ్జిగ ప్యాకెట్లు, నీళ్ల ప్యాకెట్లను పంపిణీ చేయడానికి ఆలయం లోపలకి చేర్చారు. ఆలయ అర్చకులు చెల్లు నారాయణ వంశీయులు శ్రీనివాసులు, రవి, మునీంద్ర,సూరి, వచ్చిన భక్తుల కు ప్రత్యేక పూజలు నిర్వహింపజేసి తీర్ధ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు

వైసీపీలో పలు కుటుంబాలు చేరిక

విశాలాంధ్ర- యర్రగుంట్ల : పురపాలిక పరిధిలోని ఇందిరమ్మ కాలనీ, ప్రకాష్ నగర్ కాలనీకి చెందిన పలు కుటుం బాలు ఆదివారం వైసీపీలో చేరాయి. వీరికి స్థానిక ఎమ్మెల్యే డా.సుధీర్‌రెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. జరగనున్న ఎన్నికల్లో అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి సూచించారు. పార్టీలో చేరిన వారు ప్రతాప్, బాబు, కంచం నాగేంద్రతో పాటు పలు కుటుం బాలు ఉన్నాయి. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు సంబటూరు ప్రసాద్‌రెడ్డి, స్థానిక నాయకులు దండే రవిప్రకాశ్, మోపూరి ప్రశాంత్, వజ్రా డేవిడ్‌తో పాటు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అలాగే చిలమకూరు గ్రామంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే డా.సుధీర్‌రెడ్డి, ఎమ్మెల్సీ పొన్నపురెడ్డి రామసుబ్బారెడ్డి సమక్షంలో చిలమకూరు, రంగసాయిపురం, కర్నుగుంటపల్లె, చిత్రాజుపల్లె, సున్నపురాళ్లపల్లె, పెనికలపాడు, కొత్తపల్లె గ్రామాలకు చెందిన పలువురు వైసీపీ తీర్థం పుచ్చుకున్నారు.

వైఎస్సార్ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎంపీ అవినాష్‌రెడ్డి

విశాలాంధ్ర-వేంపల్లె: వేంపల్లె నాలుగురోడ్ల కూడలిలో నూతనం ఏర్పాటు చేసిన దివంగతనేత, ఉమ్మడి మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహాన్ని ఆదివారం కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి ఆవిష్కరించారు. ఇక్కడ నూతనంగా వైఎస్సార్ విగ్రహం ఏర్పాటు చేసిన విషయం విదితమే. ఈ క్రమంలో వైఎస్సార్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో శాసన మండలి మాజీ ఉపాధ్యక్షుడు సతీష్‌రెడ్డి, జెడ్పీటీసీ రవికుమార్‌రెడ్డి, మండల కన్వీనరు చంద్ర ఓబులరెడ్డి, సర్పంచు ఆర్ శీను తదితరులు పాల్గొన్నారు.

సతీష్‌రెడ్డికి సన్మానం: వేంపల్లెలో శాసన మండలి మాజీ ఉపాధ్యక్షుడు సతీష్‌రెడ్డికి ఆదివారం సన్మానం లభించింది. ఇటీవల ఆయన వైసీపీలో చేరడం పట్ల సంతోషం వ్యక్తంచేస్తూ వృషభాచలేశ్వరస్వామి ఆలయ కమిటీ చైర్మన్ కుర్రాకుల వెంకటేసు ఆధ్వర్యంలో సతీష్‌రెడ్డిని దుశ్శాలువతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యా రంగానికి వైసీపీ ప్రభుత్వం పెద్దపీట

జెడ్పీ ఛైర్మెన్ అకేపాటి అమర్నాథ్ రెడ్డి



విశాలాంధ్ర-సిద్దవటం : విద్యకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేసిందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ధనికులతో సమానంగా పేద విద్యార్థులు చదువుకునేందుకు అమ్మఒడిని ప్రవేశపెట్టారని జెడ్పీ ఛైర్మెన్ అకేపాటి అమర్నాథ్ రెడ్డి తెలిపారు. మండలంలోని మాధవరం-1గ్రామంలోని హ్యాపీ కిడ్స్ హైస్కూల్లో కరెస్పాండెంట్ కుడుముల అనిల్ కుమార్ రెడ్డి శనివారం రాత్రి 17వ వార్షికోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జడ్పీ చైర్మన్ ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుమూల గ్రామమైన మాధవరంలో హ్యాపీ కిడ్స్ హై స్కూలును స్థాపించి స్థాయి విద్యను అందిస్తున్న కరెస్పాండెంట్ ను ఆయన అభినందిం చారు. విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించి ఉన్నత ఆశయాలతో ముందుకు సాగాలన్నారు. గొప్ప కోరికలు ఉన్న విద్యార్థులే ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారన్నారు. విద్యార్థులు నిబద్ధతతో, ప్రణాళిక బద్ధంగా చదువుకునేందుకు కృషి చేయాలన్నారు. చదువుకున్న పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. విద్యార్థులు ఉన్నత ఆశయంతో చదువుకున్నప్పుడే మేధావులు అవుతారని అభిప్రాయం వ్యక్తం చేశారు. విద్యార్థులు ఉన్నత పదవులు చేపట్టి చదువుకున్న పాఠశాలకు, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు, మంచి పేరు తేవాలని సూచించారు. అనంతరం నిర్వహించిన చిన్నారుల నృత్య ప్రదర్శన పలువురిని ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో హౌసింగ్ బోర్డ్ రాష్ట్ర డైరెక్టర్ ఇరగంరెడ్డి సుబ్బారెడ్డి, రైతు విభాగం మండల కన్వీనర్ పల్లె సుబ్బరామిరెడ్డి, మాధవరం-1 ఎంపిటిసి సభ్యులు లక్ష్మీరెడ్డి, బోగ్గిడివారిపల్లి ఎంపీటీసీ సభ్యులు చంద్రశేఖర్ రెడ్డి, మాధవరం -1 సర్పంచ్ అవ్వారు జానకిరామయ్య, మాజీ సర్పంచ్ మేకపాటి సుబ్బారెడ్డి, పాఠశాల డైరెక్టర్ శివకుమారి, ప్రధానోపాధ్యాయులు శ్రీరాములు, పారిశ్రామికవేత్త తాజుద్దీన్, సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.